ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
ఆదివారం 03, సెప్టెంబర్ 2023 16 పేజీలు

# రేషన్ డీలర్లను అక్కున చేర్చుకున్న సీఎం

-రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



9వ పేజీలో...




# అట్టహాసంగా చెన్నై షాపింగ్ మాల్ ప్రారంభం

ఖమ్మం, ప్రభాతవార్త

ఖమ్మంలో అధునాతన హంగులతో సరికొత్తగా రూపుదిద్దుకున్న చెన్నై షాపింగ్ మాల్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఖమ్మంలో బైపాస్ రోడ్డు కొత్త బస్టాండ్ సమీపంలో నిర్మించిన 17వ చెన్నై షాపింగ్ మాల్ షోరూమ్‌ను ప్రముఖ సినీ నటి కృతిశెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. శనివారం ప్రారంభ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.



16వ పేజీలో...

సినీ నటి కృతిశెట్టి, మంత్రి పువ్వాడ చేతుల మీదుగా 17వ షోరూం ప్రారంభం

ఖమ్మంలో సందడి చేసిన సినీ నటి కృతి శెట్టి, జబర్దస్త్ టీం

సరికొత్త హంగులతో ఖమ్మంలో రెండో బ్రాంచ్ ప్రారంభం

భారీగా తరలివచ్చిన అభిమానులు



2వ పేజీలో...

# తుమ్మల ఇంటికి.. పొంగులేటి

## కాంగ్రెస్‌లోకి రావాలని ఆహ్వానం

ప్రభాతవార్త, ఖమ్మం

సీనియర్ రాజకీయవేత్త, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కాంగ్రెస్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిశారు. శనివారం ఖమ్మంలోని తుమ్మల నివాసానికి పొంగులేటి వెళ్లారు. దాదాపు నాలుగేళ్ళ తర్వాత వీరిద్దరూ కలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో పొంగులేటి మాట్లాడుతూ ఏ పార్టీలో ఉన్నా తుమ్మల ప్రజల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తారని, ఆయనకు ఎంతో రాజకీయ అనుభవం ఉందని కొనియాడారు. ఇప్పటికే తుమ్మలను టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి కలిశారని, తుమ్మలను కాంగ్రెస్ పార్టీలోకి రావాలని సాదరంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. వినాశకాలే విపరీత బుద్ధి అన్నట్టుగా కేసీఆర్, బీఆర్ఎస్ పద్ధతి ఉందని విమర్శించారు. పొమ్మనకుండా పొగపెడతారని దుయ్యబట్టారు. తనకు చేసిన విధంగానే తుమ్మలను కూడా అవమానాలకు గురిచేశారని మండిపడ్డారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరే ముందు తాను తన అనుచరులు, మద్ధతుదారులతో చర్చించానని, వారందరి సూచనల మేరకు కాంగ్రెస్‌లో చేరానని పొంగులేటి చెప్పారు.

# కేసీఆర్ రాజకీయ విధానం ఫలితాలనిచ్చేనా

సర్వత్రా ఆసక్తికర చర్చ



2వ పేజీలో...

# నేరుగా.. సీఎంతోనే

## ఎంఎల్‌ఎలకు లక్కీ ఛాన్స్

అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఒక్కో ముఖ్యమంత్రి ఒక్కో రాజకీయ విధానాన్ని అనుసరిస్తూ ఉంటారు. తమ ప్రభుత్వాన్ని తిరిగి పీఠమెక్కించుకునేందుకు.,వ్యూహప్రతివ్యూహాలు పన్నుతుంటారు. ఇవన్నీ మనకు తెలియనివేంకాదు. ఐతే మన బిఆర్ఎస్ అమలు చేస్తున్న వినూత్న ప్రయోగం మాత్రం విలక్షణమేనని చెప్పవచ్చు. సాధారణంగా ఏ జిల్లాల మంత్రులు ఆయా జిల్లాల్లోని మొత్తం వ్యవస్థని నడిపించే బాధ్యతలు తీసుకోవడం ఇంతకుముందు దాకా నడిచిన సాంప్రదాయం. తమ పరిధిలోని ఎంఎల్‌ఎలను సమన్వయపరచుకుంటూ, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్ళేవాళ్ళు. గెలుపోటముల విషయంలోనూ అమాత్యులే నైతిక బాధ్యత వహించడం జరిగేది. కానీ కొంతకాలంగా నియోజకవర్గాల్లోని అధికార పార్టీ తీరుతెన్నులను గమనిస్తే., ఆసక్తికర కొత్తదనపు రాజకీయం గోచరిస్తున్నది. ఎంఎల్ఏ లే సర్వస్వతంత్రులుగా పనిచేసుకుపోతున్నారు.

# లక్షలు మింగిన వ్యవసాయాధికారి..?

దశాబ్ది వారోత్సవాల డబ్బులు సైతం సొంత ఖాతాలోకి

క్లస్టర్‌కి రూ.80వేలు నొక్కినట్టు విమర్శలు



8వ పేజీలో...

# రాజీమార్గమే రాజమార్గం

ఎస్పీ వినీత్



16వ పేజీలో...

# ఓటరు దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన వెంటనే పూర్తి చేస్తాం : కలెక్టర్ ప్రియాంక అల



8లో...

# రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి

ప్రజల ప్రయాణ కష్టాలపై రైల్వేశాఖ, ప్రభుత్వం స్పందించదా

సింగరేణి, విజయవాడ రైలు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలి : కూనంనేని

సీపీఐ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా



8వ పేజీలో...

# నేరుగా సిఎంతోనే

(మొదటి పేజీ తరువాయి..)

ప్రజాప్రయోజనాలకు సంబంధించి ఎలాంటి అవసరాలు తీరాలన్నా, తక్షణ మంజూరీలు కావాలన్నా, శాసనసభ్యునికి నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయం క్షణాల్లో అందుబాటులోకి వస్తున్నది. కళాశాలలు, పట్టణాల్లో రహదారులు, సకల మౌలికసదుపాయాల కల్పన వంటి అనేక అంశాల్లో ఎంఎల్ఎ లకు చేతినిండా స్వేచ్ఛ లభిస్తున్నది. నేరుగా ముఖ్యమంత్రి లేదా ఆయన తరపున నియమింపబడిన విశ్వసనీయ ప్రతినిధులతో వీరికి హాట్‌లైన్ ఏర్పాటయింది. దీనివల్ల ప్రజలకు ఒకరకంగా మేలే జరుగుతున్నది. అభివృద్ధి సంక్షేమ ఫలాలందడానికి లోగడ మాదిరి మితిమీరిన ఆలస్యం లేకుండా పోయింది. నిముషాల్లో సమస్యలు పరిష్కారమవుతున్నాయి. ఇదివరకైతే ఒక ఎంఎల్ఎ తన నియోజకవర్గ పరిధిలోని సమస్యలను, జిల్లా మంత్రివర్యులకు విన్నవించుకుంటే, ఆయన ద్వారా మోక్షం దొరికేది. దశాబ్దాలకాలంగా ఇదే తంతు కొనసాగింది. దీంతో తీవ్ర జాప్యం ఉండేది. నిజానికి ఆ పాతదనాన్ని అటకమీద పెట్టి ఈ కొత్తదనపు పద్ధతినే అనుసరించడం మంచిదంటూ ప్రజలంతా మెచ్చుకుంటున్నారు. తాము ఎన్నుకున్న ప్రతినిధికి సంఎం ఫేషీలో అరచేతిమందం పలుకుబడి ఉండటాన్ని గర్వంగా భావిసున్న వీరాభిమానులూ ఉన్నారు. ఇంతవరకూ బాగానే ఉన్నది. కానీ ఒక మంచి వెనకాలే ఏదోఓ లోటు కూడా తప్పదంటారు కదా పెద్దలు. ఇక్కడా కొన్ని లోటుపాట్లు దొర్లుతున్నాయి. అవేంటో చర్చిద్దాం.

### నియంతృత్వ పోకడలు పెరుగుతున్నాయా ?

తనకు నేరుగా ముఖ్యమంత్రితోనే సంబంధాలున్నాయని, అందువల్ల తానెవరికీ సబార్డినేట్‌ని కాదంటూ కొన్ని ప్రాంతాల్లోని ప్రతినిధులు, తమకివ్వబడిన అవకాశాన్ని మరోలా వినియోగిస్తున్నట్లు విమర్శలున్నాయి. అశ్వారావుపేట లాంటి చోట ఆ ఇబ్బంది లేకున్నప్పటికీ, ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావు అలాంటి మనస్తత్వం ఉన్నవారు కాదు కాబట్టి, పేట ప్రస్తావన వదిలేస్తే అత్యధిక స్థానాల్లో తమ కార్యకర్తల్ని కూడా చులకనగా చూస్తూ నియంతృత్వపోకడలతో పార్టీ మనుగడకే ఇబ్బందులు తెచ్చిపెడుతున్నారనే చర్చ సాగుతున్నది. అగ్రజుడు ఒక మంచిపని చేద్దామనుకుంటే కొందరు దీన్ని అవకాశంగా మలుచుకుని, తమ దర్పాన్ని ప్రదర్శిస్తున్నారనే అపప్రదా ఉన్నది. అంతదాకా ఎందుకు జిల్లాస్థాయి కి చెందిన రాష్ట్రస్థాయి పెద్దలే కొందరు అనేక సందర్భాల్లో ఈవిషయంలో పెదవి విరుస్తున్నట్లు తెలుస్తున్నది. రాజధానితో ఎంత హాట్‌లైన్ సదుపాయం ఉంటే మాత్రం, తమ ప్రొటోకాల్ మరచిపోతే ఎలా అంటూ నొచ్చుకుంటున్నారట. ఇక్కడ ఎవరి కారణాలు వారికుంటున్నాయి. కింద పరుస్తున్నారని ఒకళ్ళనుకుంటే, అదేం లేదని, ప్రజలకోసం పాకులాడే హడావిడిలో ఇలాంటి చిన్నచిన్న విషయాలు సహజమంటూ స్థానిక ప్రతినిధులు సమర్ధించుకుంటున్నారు. ఈమధ్యన ఒక జాతీయస్థాయి ప్రజాప్రతినిధి కూడా కొందరు కార్యకర్తల వద్ద వాపోయారట. విలువ లేకుండా ప్రవర్తిస్తే ఎలా అంటూ నొచ్చుకున్నారని తెలిసింది. చివరిగా చెప్పేదేమంటే ఇలాంటి మనస్పర్ధలు, ఇగోలు, ఒకేపార్టీలో ఎన్నికల వైరుధ్యాలు తెచ్చిపెట్టవుకదా ? ఒకసారి బిఆర్ఎస్ శ్రేణులంతా సమీక్షించుకుంటే మంచిదేమో.

# ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి..

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

## నేటి వరకు పోలింగ్ స్టేషన్‌లలో ఓటు నమోదు కేంద్రాలుంటాయని వెల్లడి..



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు నిండిన పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శనివారం భూపాలపల్లి జడ్పీహెచ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈసంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ బూత్ లెవల్ అధికారులు వారి పోలింగ్ కేంద్రాల వారీగా చనిపోయినా వ్యక్తుల పేర్లను తొలగించి అలాగే ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటుహక్కు కలిగి ఉంటే సదరు వ్యక్తి అభిప్రాయం మేరకు ఒకటి తొలగించి వారు చెప్పిన అడ్రస్‌లో ఓటుహక్కును వినియోగించుకునేలా చూడాలని, ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, అట్టి సందేహాన్ని మేము వివిధ రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడి వారి సూచన మేరకు ఓటరు జాబితా సవరణ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో కొత్తగా ఓటరు నమోదుకు వచ్చిన విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పునాదులు వేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై సలహాలు సూచనలు చేశారు. బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, అక్టోబర్ 1, 2023నాటికి 18సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు ప్రత్యేక క్యాంపులను వినియోగిస్తూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈకార్యక్రమంలో జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ, భూపాలపల్లి తాసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ పార్కుల ఏర్పాటుకు అనువైన భూమిని గుర్తించాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

పోషణ పార్కుల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఛాంబర్‌లో నీతి ఆయోగ్‌లో భాగంగా అత్యంత వెనుకబడిన మండలాల అభివృద్ధి కోసం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కన్నాయిగూడెం మండలంలో ముప్పనపల్లి, ఏటూరు, చింతగూడ, ఏటూరునాగారంలో చిన్నబోయిన పల్లిలో క్రీడా ప్రాంగణాల దగ్గర చదువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని అధికారులను ఆదేశించారు. పోషణ పార్కులో క్యారెట్, ఆలుగడ్డ, ఉల్లిగడ్డ, బీట్ రూట్ అధిక ప్రోటీన్స్ ఉత్పన్న కూరగాయలు, పండ్లు పండించే ఏర్పాట్లు చేయవలసిందిగా,ప్రభుత్వం కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగం చేసుకునే విధంగా పకడ్బందీ ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, డిఆర్‌డిఓ నాగ పద్మజా, డిడబ్ల్యుఓ ప్రేమలత, డిపిఓ గౌస్ హైదర్, డిపిఓ వెంకయ్య, కలెక్టర్ ఏఓ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కమీషనరేట్ లో సైబర్ థాణా

## వరంగల్ పోలీస్ కమీషనరేట్ ఏ.వి.రంగనాథ్

వరంగల్ క్రైం సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర సేవల కోసం వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ వినియోగంతో పాటు అదే స్థాయిలో సైబర్ నేరాలపై అదే రీతిలో ఫిర్యాదులు అందుతున్నాయి. ఇది దృష్టిలో వుంచుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు అవసరమైన ప్రదేశాన్ని పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో క్షేత్ర స్థాయిలో అధికారులతో కల్సి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ భవన ప్రాంగణంలో సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన మౌళిక సదుపాయల ఏర్పాటు, అధికారులు,సైబర్ ల్యాబ్ ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు.

ఇకపై సైబర్ బాధితులు సామాజిక మద్యామాల ద్వారా గాని 8712672222 లింక్ ద్వారా గాని ఫిర్యాదు చేమవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు సంజీవ్, సురేష్ కుమార్, ఏసీపీలు విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# తుమ్మల ఇంటికి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి..)

తుమ్మల కూడా వారి అనుచరులతో మాట్లాడి ఆయన నిర్ణయం ప్రకటిస్తారని తెలిపారు. తుమ్మల మాట్లాడుతూ అభిమానుల అభీష్టం మేరకు తన నిర్ణయం ఉంటుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా రైతాంగానికి సాగునీరు అందించడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని అన్నారు. ఆ లక్ష్యం కోసమే రానున్న ఎన్నికల్లో పోటీలో ఉంటానని పునరుద్ఘాటించారు. ఆ తర్వాత రాజకీయాల నుండి తృప్తిగా నిష్క్రమిస్తానని అన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ వారి కుటుంబ సభ్యులు శనివారం దర్శించుకున్నారు. స్వామివారి దర్శనానికి వచ్చిన పీఓ కుటుంబ సభ్యులను దేవస్థానం ఏఈఓ శ్రవణ్‌కుమార్, అర్చక స్వాములు ఘనంగా స్వాగతం పలికారు. పీఓ కుటుంబ సభ్యులను ముందుగా బలిపీఠం వద్ద ప్రత్యేక దర్శనం చేయించి, గర్భగుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లక్ష్మీతాయారమ్మ వారిని, ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్ఠతను తెలిపి, స్వామివారి పట్ట వస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు.

# పొంగి పొర్లుతున్న వాగులు..

మహముత్తారం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త

మహముత్తారం మండలంలో శనివారం తెల్లవారు జామున కురిసిన భారీ వర్షానికి వాగులు పొంగి పొర్లుతున్నాయి. మండలంలోని పెద్దవాగు, కొనంపేట వాగు, హస్పిటల్ వద్ద గల వాగులు ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వాహనదారులు, ప్రయాణీకులకు, బాటసారులకు అంతరాయం ఏర్పడింది.

# సమ్మె విరమించాలని కోరిన డిఎంఅండ్‌హెచ్ఓ

## ససేమిరా అన్న సెకండ్ ఏఎన్ఎంలు

ములుగు, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :

తమ న్యాయపరమైన సమస్యలు తీర్చాలని 18 రోజులు సెకండ్ ఏఎన్ఎంలు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద సమ్మె చేస్తున్నారు. దీనితో ములుగు డిఎంఅండ్‌హెచ్ఓ డా. అల్లెం అప్పయ్య ధర్నా శిభిరం వద్దకు చేరుకొని సమ్మె విరమించాలని కోరడం జరిగింది. అందుకు ఏఎన్ఎంలు ఒప్పుకోకపోగా సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సమ్మెలో పాల్గొన్న ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాయం సరోజన, కోడి సుజాత లు మాట్లాడుతూ పద్దెనిమిది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమని అన్నారు. సెకండ్ ఏఎన్ఎంలను పరీక్షలతో నిమిత్తం లేకుండా రెగ్యులర్ చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వడంతో పాటు మిగతా సమస్యలు పరిష్కరించాలని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఏఐటియుసి నాయకులు జెరిపోతుల పైడిబాబు, సరోజన, సుజాత, వజ్ర, సులోచన, ఆదిలక్ష్మీ, వెంకటమ్మ, వెంకటలక్ష్మీ, వీరలక్ష్మీ, రజిత, శోభారాణి, ధనలక్ష్మీ, పావని, సమ్మక్క, భాగ్యమ్మ, పుష్పలత, చంద్రకళ, గంగా, ఎల్లారీశ్వరీ, పుణ్యవతి పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల ఏర్పాటు

కన్నాయిగూడెం ప్రభాతవార్త:

కన్నాయిగూడెం మండలానికి గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మండలానికి ఇంటర్ కళాశాల కావాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క కోరగా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పందించి కన్నాయిగూడెం మండలానికి ఇంటర్ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం జరిగింది. ఇంటర్ కళాశాల ఏర్పాటుకు కొరకు మండల కేంద్రంలో 2ఎకరాల స్థలం కేటాయించి పనులు ప్రారంభించాలని ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కమీషనర్‌కి జిల్లా అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేయడం జరిగింది. అలాగే కన్నాయిగూడెం మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ములుగు ఎమ్మెల్యే సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే మండల ఎంపీపీ జనగం సమ్మక్క, జడ్పిటిసి నామకరం చందు గాంధీ, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇంచార్జ్, జాడి రాంబాబు, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, ఎంపీటీసీ చిట్యాల శైలజ అరుణ్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# కామేపల్లిలో కరెంట్ రాఘవ మృతి

కామేపల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): మండల కేంద్రమైన కామేపల్లికి చెందిన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మోసం రాఘవ (30) శనివారం మృతి చెందారు. అందుకు సంబంధించిన వివరాలు బాధిత కుటుంబీకులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ పెద్ద దిక్కుగా ఉన్న రాఘవ ఆకస్మికంగా అనారోగ్యానికి లోనై చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో కుటుంబీకులు, బంధువులు బోరున విలపించారు. కరెంట్ రాఘవ మృతి చెందిన సమాచారాన్ని తెలుసుకున్న సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా నాయకురాలు ఏపూరి లతాదేవి, జిల్లా నాయకులు పుచ్చకాయల కృష్ణయాదవ్, మాజీ జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్‌కుమార్, ఎస్‌ఎంసి కమిటీ చైర్మెన్ అమిరిబోయిన తిరపయ్య, బండి



శ్రీను, వంకాయాల పాటి ప్రసాద్, మండల నాయకులు షేక్ సలీం, సర్పంచ్ అజ్మీరా అర్జున్, ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య, వైఎస్ఆర్‌పిపి అజ్మీరా విజయలక్ష్మీరాజు నాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మాజీ సర్పంచ్ అజ్మీరా రాందాసునాయక్, ఎన్‌డి మండల కార్యదర్శి ఎన్‌వి రాకేష్, బిజెపి జిల్లా, రాష్ట్ర నాయకులు అమిరినేని వెంకటేశ్వర్లు, భాగం రంగారావు, భూక్యా శ్రీనునాయక్, పోలూరి రామచంద్రయ్య, కొమ్మినేని భద్రయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళ్లు అర్పించారు. రాఘవ మృతి తీరనిలోటు అని వారి సేవలు మరువలేనివని అన్నారు. రాఘవ మృతికి సంతాపంను వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అనంతరం రాఘవ మృతదేహానికి కన్నీటితో కుటుంబీకులు, బంధువులు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియలలో గ్రామస్తులు, రాజకీయ పక్షాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌లు, విద్యుత్ శాఖ అధికారులు, ఉద్యోగులు, సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, మాజీ సర్పంచ్ అజ్మీరా హరినాయక్, గ్రామపెద్దలు గొట్టుపర్తి శివాజీ, కోటగిరి రాము, మహంకాళి రామనర్సయ్య, కేసగాని నాగయ్య, గాదె నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 64 కేజీల గంజాయి పట్టివేత

పాల్వంచ, సెప్టెంబర్ 2 - (ప్రభాతవార్త): జిల్లా ఆబ్కారీ అధికారి జానయ్య ఆదేశాల మేరకు పాల్వంచ పట్టణంలో వాహనాల తనిఖీ నిర్వహించి కారులో తరలిస్తున్న 64 కేజీల ఎండు గంజాయిస్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ నాగేశ్వరరావు తెలిపారు. గంజాయి అక్రమ రవాణా సమాచారం మేరకు పాల్వంచ పట్టణంలోని సీతానగర్‌కాలనీ మెయిన్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు జరుపుకుతుండగా ఒక తెలుపురంగు హోండా సిటీ కార్‌లో అనుమానాస్పదంగా వస్తుండగా దానిని ఆపి తనిఖీ చేశారు. అందులో ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కార్ డిక్కీలో 64 కేజీల ఎండు గంజాయిని ఉంచి తెలంగాణ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు గుర్తించారు. వారిని అరెస్టు చేసి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ.12 లక్షలు వరకు ఉంటుందని సీఐ తెలిపారు. ఈ



తనిఖీల్లో టాస్క్‌ఫోర్స్ ఎస్సై గౌతమ్, హెడ్ కానిస్టేబుల్ హబీబ్ పాషా, కానిస్టేబుల్ వెంకట నారాయణ, గురవయ్య, సుమంత్, రాము పాల్గొన్నారు.

## ఇవిఎం' యంత్రాలపై ఓటరుకు అవగాహన అవసరం



మధిర, సెప్టెంబర్2(ప్రభాతవార్త): ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలంగా ఉన్న పౌరుల ఓటు హక్కు సద్వినియోగం పై ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేసుకునే విధంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉన్నదని తెదేపా ఖమ్మం పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు మల్లాదిహనుమంతరావు పేర్కొన్నారు. శనివారం ఆపార్టీ నియోజకవర్గ నాయకులు మధిర తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇవిఎం యంత్రాల పై అవగాహనలో భాగంగా మాక్ ఓటింగ్‌లో వారు పాల్గొన్నారు. గతంలో కంటే మెరుగైన విధంగా ఓటరు తను వేసే ఓటు నమోదుతో పాటు ఎవరికి ఓటువేసిందనేది డిస్ప్లేలో కనిపించడం జరుగుతుందని, తద్వారా ప్రతి ఒక్కరు తాము వేసిన ఓటుపై నమ్మకంతో పాటు ఇవిఎంలలో ఎటువంటి లోపాలు లేకుండా ప్రక్రియ పారదర్శకతకు వీలవుతుందన్న అభిప్రాయాన్ని హనుమంతరావు వ్యక్తంచేసారు. ఆయన వెంట వేమూరిసునీల్, చేకూరిశేఖర్‌బాబు, పాశంరామనాథం, ఆశీర్వాదం, అనుమోలుసతీష్‌లతో పాటు పలువురున్నారు.

## పవన్ కళ్యాణ్ అభిమానుల రక్తదాన శిబిరం

కామేపల్లి, సెప్టెంబర్ 2 (ప్రభాతవార్త): జనసేన పార్టీ అధినేత పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పుట్టిన రోజు సందర్భంగా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో అభిమానులు శనివారం రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి వారు రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన వారిని సొసైటీ చైర్మెన్ తీర్దాల చిదంబరరావు, సర్పంచ్ జె.లూసీ, మాజీ ఎంపిటిసి ఎస్.వీరనాగులు అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం విద్యార్థి విభాగం ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.హరికృష్ణ, చల్లా సాయి, ఓగిరాల సాయి, ఆయన సతీమణి పావని, వెంకటేశ్వర్లు, రామారావు, వేణు, రాజు, రామకృష్ణ, తెలుగు హీరోల అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





## మండల మహిళా అధ్యక్షురాలిగా దుర్గాభవాని



మధిర, సెప్టెంబర్2(ప్రభాతవార్త): మండల మహిళాకాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా కరివేద దుర్గాభవానీని నియమిస్తూ శనివారం జిల్లా అధ్యక్షురాలు దొబ్బలసౌజన్య నియామకపత్రాన్ని మండల కాంగ్రెస్ కార్యాలయంలో అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అందచేసారు. దుర్గాభవాని మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్‌పార్టీ విస్తరణకు రానున్న ఎన్నికల్లో అభ్యర్థి విజయానికి అన్నికమిటీలతో కలిసి సమన్వయంతో పనిచేస్తానన్నారు. తనకు ఈపదవిని ఇచ్చిన సిఎల్‌పి నేత మల్లుభట్టివిక్రమార్కకు ఇతర నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య

టేకులపల్లి, (ప్రభాతవార్త): మధ్యానికి బానిసై పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని కోయగూడెం గ్రామానికి చెందిన కాకటి నారాయణ కుమారుడు కాకటి సురేష్ (36) కోయగూడెం ఓసిలో డైలీ వేజ్ లేబర్‌గా పనిచేస్తూ గత 3 నెలలుగా పని మానేసి ఇంటి వద్దనే ఉంటూ అతిగా మధ్యానికి బానిసైనాడు. మద్యానికి భానిసైన సురేష్ ఆగస్టు 28న తన భార్యతో గొడవ పడగా భార్య పుట్టింటికి వెళ్లింది. దీంతో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని పురుగుమందు తాగాడు. గమనించి కుటుంబ సభ్యులు కొత్తగూడెం వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎఎస్సై భూక్యా సూర్య తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్యతో పాటు పిల్లలకు కలరు.

## స్నేహితుడు తండ్రి చనిపోతే అండగా నిలిచిన ఫ్రెండ్స్



వైరా, సెప్టెంబర్02, (ప్రభాతవార్త): వైరా మున్సిపాలిటీ పరిధిలో సంతబజార్‌కు చెందిన చీదిరాల నర్సింహారావు అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించారు. గతంలోనే చనిపోయిన అతని కుమారుడు ప్రభుదాసు స్నేహితులు విషయం తెలుసుకొని వచ్చి దారగాని చంద్రశేఖర్, జాలాది రామక్రిష్ణ ఆధ్వర్యంలో మిత్రులందరు కలిసి సేకరించిన రూ.2వేల నగదును జాలాది రామక్రిష్ణ, ఎన్‌హెచ్‌కె.ప్రసాద్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ స్నేహితుడి తండ్రి చనిపోయాడని తెలుసుకున్న మేము అందరం వచ్చి ఆ కుటుంబానికి అండగా నిలవడం జరిగిందని అన్నారు.

## ఊరూరా వై.యస్.ఆర్ వర్ధంతి

అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 02, (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన అన్నపురెడ్డిపల్లి, రాజాపురం, యర్రగుంట, అబ్బుగూడెం గ్రామాలలో శనివారం కీ.శే డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి 14 వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులు, వైయస్ఆర్ అభిమానులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి వై.యస్ చేసిన కృషి మరువలేనిదని, ఆ మహానుభావుడి పథకాలు, సంస్కరణలతో ప్రజలలో ఆయన చెరగని ముద్ర వేసుకొన్నారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మంచి రోజులు వచ్చినట్లేనని, పార్టీ గెలుపుకోసం ప్రతి ఒక్కరూ సైనికునిలా పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు. పలు చోట్ల జరిగిన కార్యక్రమాలలో మండల అధ్యక్షులు వనమా గాంధీ, పర్సా వెంకటేశ్వరరావు, సర్పంచ్ పద్మ, నాయకులు భీముడు, వెంకటరామిరెడ్డి, రామయ్య, వెంకటేశ్వరరావు, జమలయ్య, ప్రసాద్, శీతారాములు, నరసింహారావు, రాంబాబు, తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు

**-కండువా కప్పి ఆహ్వానించిన రేగా, తెల్లం**

*భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త):*



భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డులో గల శుభం ఫంక్షన్ హాల్‌లో శనివారం భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ సహ ఇతర పార్టీలకు చెందిన సుమారు 500 కుటుంబాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌ల సహకారంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్నదని, రానున్న రోజులలో భద్రాద్రి ఆలయాన్ని మరో యాదాద్రి ఆలయంగా తీర్చిదిద్దేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని ఆయన గుర్తు చేశారు. దేశంలో సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రజలకు అండగా ఉండే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో జిల్లాలో అన్ని స్థానాలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుస్తారని అన్నారు. భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధి తెల్లం వెంకట్రావుతోనే సాధ్యమని ఆయన అన్నారు. ఎన్నికలలో పార్టీ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావుని గెలిపించాలని పార్టీ నేతలకు సూచించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి వెళ్లి వివరించాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు.

## ఘనంగా రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*



బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ, కాంగ్రెస్ నాయకులు, వైఎస్ఆర్ వైఎస్ఆర్ అభిమానులు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ చూపిన బాటలో పయనిస్తూ, ప్రజల అభ్యున్నతికై నిరంతరం పనిచేయడానికి పునరంకితమవుతూ కాంగ్రెస్ సారథ్యంలో ఏకతాటిగా ముందుకుసాగుతూ రాజశేఖర్‌రెడ్డి స్వర్ణయుగ పాలనకై నడుము బిగించాలని పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, భోగాల శ్రీనివాసరెడ్డి, తెల్లం నరేష్, ఉబ్బా వేణు, మండల టౌన్ ప్రెసిడెంట్ మందా నాగరాజు, నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు పూలపెల్లి సుధాకర్‌రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, దారం వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, గుండెబోయిన వెంకన్న, పలువురు సర్పంచులు, తాటి వీరాంజనేయులు, పాయం వెంకటేశ్వర్లు, శర్నా వెంకటేశ్వర్లు, పాలకొండ ప్రభాకర్, నాగమురళి, ఆటో శ్రీను, దాసరి సాంబ, యాకూబ్ పాషా, నిమ్మల హరీష్ యాదవ్, సత్తిపండు, పాల్గొన్నారు.

## ఓటరు ధరఖాస్తులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**-రాష్ట్ర ఎన్నికల అధికారుల**

**నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో**

**పాల్గొన్న ఐటీడీఏ పీవో**

*భద్రాచలం (ప్రభాతవార్త):*



రెండవ ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా వచ్చే దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఫిజికల్‌గా వచ్చే ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, దరఖాస్తులను సంబంధిత తహసిల్దార్‌లు బూత్ స్థాయి అధికారులకు ఎప్పటికప్పుడు కేటాయిస్తూ మూడు రోజులలో క్షేత్రస్థాయి విచారణ పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, రాష్ట్ర జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్ర స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు, అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటింగ్ టర్న్ అవుట్ పెంపుకు తీసుకోవాల్సిన చర్యలు, నూతన ఓటర్ల నమోదు, ఓటర్ల జాబితాలో లింగ నిష్పత్తి, జనాభా ఓటర్ల నిష్పత్తి తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా కలెక్టర్ పీఓలకు పలు సూచనలు చేశారు. 18 సంవత్సరాల నుండి 19 సంవత్సరాలు నిండిన వారు ఎవరిని వదలకుండా తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేయాలని, దివ్యాంగులు, 80 సంవత్సరాలు నిండిన వారు వెబ్సైట్‌లో నమోదు చేసి తప్పనిసరిగా మార్కింగ్ వేయాలని అన్నారు. కాలేజీ, పాఠశాలల్లో ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాములు ఏర్పాటు చేయాలని, తప్పనిసరిగా మహిళా సంఘాలను ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలని, బిఎల్ఓలు తప్పనిసరిగా ఎలక్షన్ విధులు సక్రమంగా నిర్వహించాలని, బిఎల్ఓ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ తప్పనిసరిగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పి, ఓటర్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. అనంతరం ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.. తమరి సూచనల మేరకు ఎస్టీ పినపాక 110 నియోజకవర్గంలో ఓటర్ అవేర్నెస్ క్యాంపులు ఏర్పాటు చేశామని, 18 సంవత్సరాలు నిండిన వారికి తప్పనిసరిగా ఓటర్ నమోదు జాబితాలో పేర్లు నమోదు చేస్తామని, కళాశాలలో, పాఠశాలల్లో ఓటర్ అవేర్నెస్ ప్రోగ్రాములు ఏర్పాటు చేస్తామని, పినపాక నియోజకవర్గంలో బిఎల్ఓలు ఓటర్ నమోదు ప్రక్రియ గురించి చాలా శ్రద్ధతో విధులు నిర్వహిస్తున్నారని సీఈఓకు వివరించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం ఎలక్షన్ నయాబ్ తహసిల్దార్ నాగరాజు, ఏఈఓ రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

*భద్రాచలంఅర్బన్, (ప్రభాతవార్త):*



భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా మార్కెట్ సెంటర్ నందు గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ మాట్లాడుతూ.. రాజశేఖర్‌రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బలుసు నాగ సతీష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరెల సుధీర్, యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, ఎన్ఎస్‌యుఐ డివిజన్ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్, అంబటి మణికంఠ, నాగరాజు, గొడుగు సాయి, సురేష్, అరవింద్, వాసం వీరు, మహిళా కాంగ్రెస్ నాయకుడు పందాల సరిత, మద్దేటి జయ, కళ్యాణి, గౌరీ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## "కనికరం చూపండి" కల్వకుంట్ల సారూ ..!

**-రెండవ ఏఎన్ఎంల సమస్యలు**

**పరిష్కరించేదెప్పుడో ..?**

**-కరోనా సమయంలో ప్రాణాలకు**

**తెగించి ప్రజాసేవలో రెండవ**

**ఏఎన్ఎంలు**

**-రెగ్యులైజేషన్ కోసం గత కొన్ని**

**రోజులుగా సమ్మె చేస్తున్న రెండవ**

**ఏఎన్ఎంలు**

*దుమ్ముగూడెం, (ప్రభాతవార్త ):*



తెలంగాణ రాష్ట్రం వస్తే రాష్ట్రంలోని అందరి బ్రతుకులు బాగుపడతాయని, మీ అడుగులో అడుగు వేస్తూ .. మీరు సాధించిన తెలంగాణ బంగారు తెలంగాణ చేస్తానని మీరు చెప్పిన మాటలకు ఎంతో ఆనందించాం ... సాధించుకున్న తెలంగాణలో మా బ్రతుకులు మారుతాయని ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తూ ఉన్నామని మాపై కనికరం చూపండి కల్వకుంట్ల సారూ అంటూ రెండవ ఏఎన్ఎంలు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌ను వేడుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా రెండవ ఏఎన్ఎంలు తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలంటూ సమ్మె బాటను పట్టారు. ఆగష్టు 16వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు దిగారు. తెలంగాణ రాష్ట్రంలో పలు శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగస్తులను రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేసిందని, ఎంతో కాలంగా ప్రజలకు సేవ చేస్తూ కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి ముందు వరుసలో పనిచేశామని, అటువంటి మాపై కనికరం చూపండంటూ రెండవ ఏఎన్ఎంలు రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. చాలీ చాలని జీతంతో కుటుంబసభ్యులను పోషిస్తూ ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుతూ ప్రజల సేవే పరమావధిగా భావిస్తూ పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలంటూ రెండవ ఏఎన్ఎంలు సమ్మె బాటను పట్టారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌హెచ్ఎం (పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీ, ఆర్‌బీఎస్‌కే, ఆర్‌సీహెచ్)లో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలందరిని ఎటువంటి షరతులు లేకుండా, పరీక్షలు లేకుండా బేషరతుగా ప్రభుత్వం రెగ్యులర్ చేయాలని ఎంహెచ్ఎస్ఆర్‌బీ విడుదల చేసిన ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) నోటిఫికేషన్ 2/2023ను వెంటనే రద్దు చేయాలని ఈసీఏఎన్ఎంలను, కాంట్రాక్ట్ అండ్ అవుట్ సోర్సింగ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలంటూ తదితర డిమాండ్‌లతో రెండవ ఏఎన్ఎంలు సమ్మె బాటను పట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మంచి హృదయంతో తమ బతుకుల్లో వెలుగులు నింపాలని, ముక్తకంఠంతో వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

**-కుంటు పడుతున్న వైద్యసేవలు**

రెండవ ఏఎన్ఎంలు సమ్మె బాట పట్టడంతో గ్రామీణ ప్రాంతాల్లోని వైద్యసేవలు కుంటు పడుతున్నాయి. సబ్ సెంటర్ ఫరిధిలోని కొన్ని గ్రామాలు రెండవ ఏఎన్ఎంకు అధికారులు కేటాయించగా ఆయా గ్రామాల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, జ్వరపీడితులు, డయేరియా తదితర వ్యాధి గ్రస్తులను రెండవ ఏఎన్ఎంలు నిత్యం గ్రామాలలో తిరుగుతూ వారికి వైద్యసేవలను అందిస్తున్నారు. గత 15 రోజులుగా ఈ రెండవ ఏఎన్ఎంలు సమ్మె బాట పట్టడంతో ఆ వైద్యం సేవలు కుంటుపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు రెండవ ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించి గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు చేపట్టాలని, గ్రామీణ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

# ఎర్రుపాలెం కాంగ్రెస్ పార్టీకి మరో షాక్

### -ఇనగాలిలో 20 కుటుంబాల కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరిక

ఎర్రుపాలెం ప్రభాతవార్త:
ఎర్రుపాలెం మండలం ఇనగాలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి 20 కుటుంబాలు చేరారు. పార్టీలో చేరుతున్న వారికి బీఆర్ఎస్ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున వేల సంఖ్యలో ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని, దానిలో భాగంగా ఆదివారం ఇనగాలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి



బీఆర్ఎస్ పార్టీలో చేరారని, పార్టీలో ఉన్న పాత వారు కొత్త వారు కలిసి కట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు చావ రామకృష్ణ, ఎర్రుపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు పుల్లారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు పులి శిరీష్, ఎనగాలు ఎంపీటీసీ సభ్యులు పొట్ట పింజర నరసింహం, భీమవరం ఎంపీటీసీ సంక్రాంతి కృష్ణారావు, రేమిడిచర్ల సర్పంచ్ పురుషోత్తం రాజు, కిషోర్ పుల్లారెడ్డి ప్రశాంత్ సొసైటీ అధ్యక్షులు మదన్ మోహన్‌రెడ్డి, కుడుములు మధుసూదన్‌రెడ్డి, కత్తి రవి, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు



పాల్గొన్నారు.

# 9న జరిగే లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి

### -పోలీస్ ఎక్సైజ్ అధికారులు న్యాయవాదులతో జడ్జి

మధిర, సెప్టెంబర్2 ప్రభాతవార్త
ఈనెల 9న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న జాతీయ మెగాలోక్‌అదాలత్‌ను విజయవంతం చేయాలని మధిర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి కార్తీక్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన ప్రిన్సిపల్ జూ. సివిల్‌జడ్జి కోర్టు, అదనపు జడ్జికోర్టుల పరిధిలోని వైరా. మధిర సిఐలు, మధిరటౌన్, రూరల్, ఎర్రుపాలెం, బోనకల్, వైరా, తల్లాడ పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు, మధిర ఎక్సైజ్‌శాఖ సిఐ, న్యాయవాదులతో ఆయన సమీక్షను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీకుదుర్చుకునేందుకు వీలుగా ఉన్న అన్నికేసుల్లో ఇరువర్గాలను రాజీకి వచ్చే విధంగా అవగాహన కల్పించాలని కోరారు. అలాగే చిన్న చిన్న కారణాలతో కోర్టు కేసులను కొనసాగిస్తున్న కక్షిదారులు, వాద ప్రతివాదులు



రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలని, తద్వారా శాంతియుత స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించుకోవచ్చునని, ఈలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయడంలో బాగంగా కేసుల పరిష్కారాన్ని న్యాయవాదులు, పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు, కోర్టు పిసిలు సహకరించాలని జడ్జికోరారు. ఈకార్యక్రమంలో వైరా ఎసిపి ఎం.ఎ. రెహమాన్, మధిర, వైరా సిఐలు జె. వసంత్‌కుమార్, ఎన్. సాగర్, మధిర సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు రాజేష్, ఎం. సురేష్, సాయికుమార్, రఫి, వైరా ఎస్ఐ మేడాప్రసాద్, తల్లాడ ఎస్ఐ పి. సురేష్, ఎక్సైజ్ ఎస్ఐ శర్వాణి, కిరిటి(వైరా), ఎపిపిలు నాగలక్ష్మి, జె. భద్రయ్య, న్యాయవాదులు వాసంశెట్టికోటేశ్వరరావు, కావూరిరమేష్, కె. విజయ్‌కుమార్, ఎం. సతీష్, కోర్టు సిబ్బంది ఉన్నారు.

# పేదవాని గుండెల్లో నిలిచిన మహానేత వైఎస్సార్

మధిర, సెప్టెంబర్2 ప్రభాతవార్త
కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాన్ని అనుసరిస్తూ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా దివంగత వైఎస్, రాజశేఖర్‌రెడ్డి అందించిన పాలన చరిత్రలో స్థిరస్థాయిగా నిలిపోతుందని కాంగ్రెస్‌పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం వైఎస్ఆర్ 14వ వర్ధంతిని పురష్కరించుకుని మధిరలోని పార్టీ కార్యాలయం కేశవ్‌భవన్‌లో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. ఈసందర్భంగా మండల కమిటి అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని ప్రజలకు సంక్షేమఫలాలను అందించడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి చేసిన కృషి అనిర్వచనీయమైనదన్నారు. నాటి ఇందిరమ్మరాజ్యంలో అమలైన పేద, మధ్యతరగతి, మైనార్టీల సంక్షేమం రోటి, కపడా, ఔర్ మఖాన్ అనే క్షేత్ర స్థాయి మౌళిక వసతులను అన్నివర్గాలకు వర్తింపచేయడమే



కాకుండా, ప్రజలందరికి ఆరోగ్యశ్రీసేవలను అమలుచేసి వేలాది గుండెలు ఆగిపోకుండా కాపాడి ఆ కుటుంబాల్లో పునర్జీవ పరిస్తితులను నెలకొల్పిన మహానేత వైఎస్ అన్నారు. ఫీజ్‌రీయంబర్స్‌మెంట్‌ను అమలుచేసి గ్రామీణపేద విద్యార్ధులకు ఉన్నతవిద్యావకాశాలు, రైతన్నలకు ఉచితవిద్యుత్‌ను, సబ్సిడీలను అందించమే కాకుండా పంటలబీమాను రుణమాఫీని అమలుచేసి అన్నదాతలకు అండగా నిలిచారన్నారు. ఆయన అందించిన పాలన సంక్షేమ, అభివృద్ధి పథకాలు నేటి ప్రభుత్వాలకు స్పూర్తిగా నిలిచాయని, ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచి ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో మండల, పట్టణ బాద్యులు, డివిజన్ కమిటీల అధ్యక్షులు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఎస్పిని కలసిన పబ్లిక్‌ప్రాసిక్యూటర్

మహబూబాబాద్, సెప్టెంబర్02, ప్రభాతవార్త
మహబూబాబాద్ జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలకమారి వెంకటేశ్వర్లు శనివారం జిల్లా నూతన ఎస్పి జి. చంద్రమోహన్‌ను మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శుభాకాంక్షలు తెలిపారు.





## హామీల అమలులో ప్రభుత్వం విఫలం



ప్రభాతవార్త చింతకాని సెప్టెంబర్ 02
ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని టిడిపి మండలాధ్యక్షులు నున్న తాజుద్దీన్ తెలిపారు. టిడిపి తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం ఆదేశాల మేరకు ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో తాహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నున్న మాట్లాడుతూ ఎన్నికల హామీలు అయిన దళితులకు 3 ఎకరాల భూమి, నిరుద్యోగ యువతకు భృతి, డబుల్ బెడ్‌రూం ఇల్లు, ఇతరత్రా హామీల అమలులో ప్రభుత్వం ఘోరంగా విఫలైందన్నారు. అనంతరం తాసీల్దార్ రమేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు, పెంట్యాల రామారావు, తేలుకుంట్ల శ్రీనివాసరావు, మల్లెల సత్యనారాయణ, వంకాయలపాటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండలాధ్యక్షురాలిగా ప్రమీల

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 01



కాంగ్రెస్ మహిళ మండలాధ్యక్షురాలిగా అమరేశి ప్రమీల నియమితులయ్యారు. నియామాక పత్రాన్ని ఖమ్మం జిల్లా మహిళ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య శనివారం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ బిఆర్ఎస్ వైఫల్యాలను ఎత్తి చూపుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. తనను మండలాధ్యక్షురాలిగా ఎంపిక చేసినందుకు మధిర ఎంఎల్ఎ, సిఎల్‌పి నాయకులు మల్లు భట్టి విక్రమార్కకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసీసీ సభ్యులు పైడిపల్లి కిశోర్, కాంగ్రెస్ మండలాధ్యక్షులు గాలి దుర్గారావు, పార్టీ సీనియర్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, కోఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, యూత్ నాయకులు భద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు అభినందనలు

ప్రభాతవార్త బోనకల్ సెప్టెంబర్ 01
ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి మరియు ఉత్తమ ఫలితాల సాధనలు విశేష సేవలు అందించి గతంలో మండల స్థాయి, జిల్లా స్థాయి అవార్డులు పొంది నేడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు మండలంలోని రాపల్లి యూపిఎస్ స్కూల్ అసిస్టెంట్ (గణితం) ఆవుల రాంబాబు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల కమిటీ జిల్లా కోశాధికారి రాంబాబు, మండలాధ్యక్షులు భూపతి ప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు చంద్ర ప్రసాద్, పి. పుల్లారావు, పి. నర్సింహారావు, కోశాధికారి కె. రమేష్, సౌభాగ్యలక్ష్మి, టి. లక్ష్మి, సద్దాబాబు, పి. గోపాలరావు, చిన్న రంగారావు, కె. శ్రీనివాసరావు, జల్లా కోటయ్య తదితరులు ఉన్నారు.




# పేద పిల్లల అభ్యున్నతికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

**- ఉన్నతి శిక్షణా శిబిరాన్ని సందర్శించిన డీఈవో సోమశేఖరశర్మ**



కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:

పేద పిల్లల అభ్యున్నతికి ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు హాజరవుతున్న విద్యార్థులందరూ పేద పిల్లలేనని, వారి అభ్యున్నతికి నిరంతరం కృషి చేయడమే ప్రభుత్వ ఉపాధ్యాయుల కర్తవ్యం అని డీఈవో చెప్పారు. పాల్వంచలోని బొల్లోరిగూడెం ఉన్నత పాఠశాలలో 'ఉన్నతి' గణిత శిఓణ కార్యక్రమంలో ఆయన సందర్శించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు మన ఊరు మనబడి వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమాల ద్వారా కోట్ల రూపాయలను వెచ్చిస్తుందని, ఈ క్రమంలో వాటి ఫలాలు పేద విద్యార్థులకు అందాలని కోరారు. చదవడం, రాయడం, గణిత ప్రాథమిక ప్రక్రియలో విద్యార్థులు మెరుగుకావాలని, అందుకే తొలిమెట్టు, ఉన్నతి లాంటి కార్యక్రమాలు ప్రభుత్వం చేపడుతుందని, వాటి లక్ష్య సాధనకు ఈ శిఓణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో జరిగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్క ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులతో సత్సంబంధాలను కలిగి ఉండి వారిని చైతన్యపర్చి ఈ సమావేశాల్లో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కో ఆర్డినేటర్లు ఏ.నాగరాజశేఖర్, సైదులు, సతీష్ కుమార్, కోర్సు డైరెక్టర్ రాజమొగిలి, ఆర్‌పీలు పవన్, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని జాబ్ మేళాకు విశేష స్పందన

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:



స్థానిక ప్రియదర్శిని డిగ్రీ, పీజీ కళాశాలలో శనివారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని కళాశాల కరస్పాండెంట్ కాటేపల్లి నవీన్‌బాబు తెలిపారు. ఈ ఉద్యోగ మేళాలో సుమారు 180 మంది అభ్యర్థులు పాల్గొనగా వారిని టెక్ మహేంద్ర, సైక్స్, హెచ్‌డీఎఫ్‌సీ సంస్థల ప్రతినిధులు మూడు రౌండ్‌లలో వివిధ పరీక్షలు నిర్వహించి 35 మందిని ఫైనల్ రౌండ్‌కు ఎంపిక చేశారు. 24 మందిని అభ్యర్థులను ఎంపిక చేశారని, వారిలో టెక్ మహేంద్ర కంపెనీకి 6, సైక్స్‌లో 6, హెచ్‌డీఎఫ్‌సీలో 12 మందిని ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ నయీంపాషా తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులను అభినందిస్తూ కళాశాల డైరెక్టర్ రామనేని చలపతిరావు ఈ ఉద్యోగ మేళాకు సహకరించిన మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధి షరీఫ్, వివిధ కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల వైస్ ప్రెసిడెంట్ రాయల వివేక్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాస్, పీడీ కాశిమళ్ల రమేష్‌లు పాల్గొన్నారు.

## ప్రయాస్ 2023-24 యువతీ యువకులకు పరిశోధన రంగాలపై ఆసక్తి

**- ఒక్కొక్క ప్రాజెక్టుకు రూ.50 వేలు : డీఈవో**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:

యువతీ యువకులను శాస్త్రీయ పరిశోధనా రంగాలపై ఆసక్తి చూపడం కోసం ఎన్‌సీఈఆర్‌టీ న్యూ ఢిల్లీ ప్రయాస్ 2023-24 అనే పథకాన్ని నూతనంగా ప్రవేశపెట్టిందని జిల్లా విద్యాశాఖాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సైన్స్ ఆఫీసర్ చలపతిరాజులు తెలిపారు. దేశంలోని యువకులు పరివోధన పట్ల ఆసక్తి చూపడం కోసం వారిలో దాగి ఉన్న నూతన ఆలోచనలకు పదును పెట్టడం కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినట్లు వారు తెలిపారు. తాము రూపొందించిన ప్రాజెక్టుకు సమాజానికి ఉపయోగపడేదిగా ఉండాలని చెప్పారు. ఎంపికైన ప్రాజెక్టుకు రూ.50 వేలు నగదు బహుమతిని అందజేస్తారన్నారు. 9, 10, 11 తరగతులు చదివే విద్యార్థులు ఈ పథకానికి అర్హులని చెప్పారు. 14 నుంచి 18 సంవత్సరాలు వయస్సు కలిగిన వారు ఈ టీమ్‌లలో ఇద్దరు విద్యార్థులతో పాటు ఒక గైడ్ టీచర్ ఉంటారని అన్నారు. ఈ నెల 20వ తేదీలోగా ధరఖాస్తు ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలని అన్నారు. వివరాల కోసం సైన్స్ ఆఫీసర్ చలపతిరాజు 9247296012 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## గణేష్ టెంపుల్ హుండీ ఆదాయం రూ.3.31 లక్షలు

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో శనివారం ఆలయ హుండీలను లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్చి 13 నుంచి ఈ నెల 2వ తేదీ వరకు 5 నెలలు 19 రోజులకు భక్తులు సమర్పించిన కానులను ఎండోమెంట్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో దేవస్థాన ఈవో సులోచన, కరూర్ వైశ్యా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ డి.రవీందర్, పోలీస్ సిబ్బంది సమక్షంలో హుండీలను విప్పగా నాణెముల ద్వారా రూ.35,749, నోట్ల ద్వారా రూ.2,95,293 మొత్తం కలిపి రూ.3,31,042 వచ్చినట్లు చెప్పారు. వచ్చిన కొన్ని బంగారు, వెండి వస్తువులను తిరిగి హుండీలో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చక సిబ్బంది, ఆలయ సేవా సమితి పాల్గొన్నారు.

## ముమ్మరంగా గృహలక్ష్మీ దరఖాస్తులు విచారణ ప్రక్రియ

కొత్తగూడెం, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:



గృహలక్ష్మీ ధరఖాస్తులు విచారణ ప్రక్రియ ముమ్మరంగా జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. గృహలక్ష్మీ ధరఖాస్తులు విచారణ ప్రక్రియపై శనివారం కలెక్టర్ ఒక ప్రకటన జారీ చేశారు. గృహలక్ష్మీ ధరఖాస్తుదారుల వద్దకు ప్రభుత్వ సిబ్బంది వెళ్లి పరిశీలన చేస్తున్నారని, స్థలాల పరిశీలన, వివరాల సేకరణ జిల్లాలో సొంతింటి కోసం 86,773 ధరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. సొంత



స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం రూ.3 లక్షల ఆర్థిక సాయం అందించేందుకు ఈ పథకాన్ని అమలులోకి తెచ్చినట్లు చెప్పారు. పథకానికి గత నెలలో అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో పేదల నుంచి ధరఖాస్తులు స్వీకరించామని చెప్పారు. వచ్చిన ధరఖాస్తులు అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ధరఖాస్తుకు జత చేసిన ఆధారాల వారీగా వివరాలు సేకరిస్తున్నారని, ధరఖాస్తు దారులు విచారణ టీములకు ఆధారాలు చూపాలని అన్నారు. విచారణ ప్రక్రియను ఆర్డీవోలు తనిఖీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



## రాష్ట్ర వ్యాప్తంగా 104 ఉద్యోగుల ధర్నా

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:



రాష్ట్ర వ్యాప్తంగా 104 ఉద్యోగులు ధర్నా చేస్తున్నారు. సీఐటీయూ యూనియన్ ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి దొడ్డ రవి ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా హెడ్ క్వార్టర్ లో ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం 104 అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరికి చాలీచాలని జీతాలు ఇస్తూ వారిపై అధిక పని భారాన్ని మోపుతూ శ్రమ దోపిడీ చేస్తుందని, ఉద్యోగులకు చెల్లించాల్సిన పీఎఫ్, ఈఎస్ఐలో కూడా ఏజెన్సీ దోపిడీ చేస్తున్నారని, 104 ఉద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. సమాన పనికి సమాన వేతనం, 104 ఉద్యోగులకు ఉద్యోగభద్రత కల్పించాలని, 35 సాధారణ సెలవులు ఇవ్వాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో 104 ఉద్యోగులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన అదనపు కలెక్టర్

ములకలపల్లి, సెప్టెంబరు 2 ప్రభాతవార్త :

ములకలపల్లి మండలంలో జిల్లా అదనపు కలెక్టర్ పర్సా రాంబాబు శనివారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ములకలపల్లి, సీతారాంపురం, పూసుగూడెం గ్రామాల్లో పోలింగ్ బూత్‌లను సందర్శించి అక్కడ ఓటర్లకు ఏర్పాటు చేసిన సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం బీఎల్‌వోలను ఓటరు నమోదుకు సంబంధించి పలు సూచనలు చేశారు. పూసుగూడెం పాఠశాలను సందర్శించి మన ఊరు-మనబడి కింద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ములకలపల్లిలో స్పెల్-2 హిందీ సబ్జెక్టులో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషిచేయలన్నారు. ఆయన వెంట ఏఎంవో నాగరాజు, శేఖర్, శిక్షణ కోర్సు డైరెక్టర్ ఎండీ.బాబా షఫీయుద్దీన్‌లు ఉన్నారు.



# మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



**పాల్వంచ, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:**
పాల్వంచ, కొత్తగూడెం మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమీక్షించారు. తెలంగాణ నగర్‌కు విద్యుత్ సరఫరా విషయంపై విద్యుత్‌శాఖ అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం కమిషనర్ రఘు, పాల్వంచ కమిషనర్ స్వామి, మున్సిపల్ డీఈలు రవి, మురళీ, పాల్వంచ ఎలక్ట్రికల్ డీఈ నందయ్య, ఏడీఏ లక్ష్మణ్, ఏఈలు రాంబాబు, సాహితి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమశాఖలో ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీలకు అవకాశం కల్పించాలి

**పాల్వంచ, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:**



తెలంగాణలో పాఠశాల ఉపాధ్యాయులతో సమానంగా ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న గిరిజన సంక్షేమ శాఖ హెచ్‌ఎంలు, ఉపాధ్యాయుల బదిలీలు చేయాలని, తెలంగాణ హైకోర్టు తీర్పు 30.8.2023పై ఉదహరించిన సూచనల ప్రకారం పాఠశాల విద్యాశాఖలో పనిచేస్తున్న వారికి న్యాయం చేఉయాలని కోరారు. టీడబ్ల్యూ ప్రైమరీ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలతో అత్యధికులు 1వ తేదీ సెప్టెంబర్ నాటికి వారికి సంబంధించి పాఠశాలల్లో 8/5 సంవత్సరాల గరిష్ట వ్యవధిని పూర్తి చేశారని, అదే విధంగా కోర్టు మార్గదర్శకాల ప్రకారం బదిలీల కోసం వారు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు. బదిలీలు చేసే అవకాశం జీవోఎంఎస్ నంబర్ 9లో జారీ చేయబడిందని, హెచ్‌ఎంలు, ఎస్ఏల క్యాడర్‌లోకి పదోన్నతులు చాలా కాలం పాటు పెండింగ్‌లో ఉన్నాయని, గిరిజన సంక్షేమశాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అనేక అంశాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, వెంటనే న్యాయం చేయాలని కోరారు. ఈ సమస్యలపై అధికారులకు వినతి పత్రం అందించారు. వెంటనే ఏడీ స్పందించి త్వరలోనే షెడ్యూల్ జారీ చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో రాములు నాయక్, ఆలే వేదాద్రి, మండి బయ్యన్న, బాబు, మల్లేష్, లింగస్వామి, మూడ్ బాలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

**పాల్వంచ, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:**
పాల్వంచలోని అన్ని వార్డుల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని బీజేపీ రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచ మున్సిపల్ వేనేజర్‌కు వినతి పత్రం అందించారు. జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా మట్టి తోటి పూడిక పోయినాయని, వెంటనే మురికి కాలువలను శుభ్రం చేయించాలని అన్నారు. పాల్వంచ రహదారిపై మార్కెట్ ఏరియాలో తప్ప చాల కాలనీల్లో పారిశుధ్య పనులు జరగడం లేదని, వర్షాలు వచ్చి పోయినా కారణంగా కాలువలు నిండి బజారులలో చెట్లు పెరిగి పాల్వంచ స్లమ్ ఏరియాగా దర్శనమిస్తోందని అన్నారు. ప్రతీ వార్డులో శుభ్రత లోపించిందని, వెంటనే పారిశుధ్య పనులు జరిగేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మనుపురి ప్రభాకర్, రాపాక రమేష్, గంధం ప్రసాద్ గౌడ్, కటికలా రంజిత్, మాలోత్ ప్రశాంత్ నాయక్, పాపావత్ నరేందర్, విజయ్‌కుమార్, ప్రదీప్‌లు పాల్గొన్నారు.



## ఘనంగా రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు

**కొత్తగూడెం, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:**



దివంగత నేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఓటమి ఎరుగని మహానేత వైఎస్ఆర్ అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉచిత విద్యుత్ అందించిన యోధుడు అని చెప్పారు. తొలిసారిగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా అడుగుపెట్టిన వైఎస్ఆర్ మొత్తం ఆరు సార్లు పులివెందుల నుంచి ఎన్నిక కాగా నాలుగు సార్లు కడప నియోజకవర్గం నుంచి పార్లమెంట్‌లో అడుగుపెట్టారని, ఆయన పోటీ చేసిన ప్రతీ ఎన్నికల్లోను విజయం సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాయల శాంతయ్య, బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, జలిల్, పల్లపు వెంకటేశ్వర్లు, కల్లేపల్లి రాజా, సిరంగి శ్రీనివాస్, శనగ లక్ష్మణ్, అక్బర్, చారీ, సుబ్బారెడ్డి, చంద్రగిరి సత్యనారాయణ, అనీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన

**చుంచుపల్లి, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:**



మండలంలో భారత ఎన్నికల ఓటింగ్ సంఘం ఆదేశానుసారం నేటి నుంచి చుంచుపల్లి మండలంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై యూనిట్ బ్యాలెట్ యూనిట్ వీవీప్యాడ్‌లపై నేడు నందాతండా, చుంచుపల్లి తండా, విద్యానగర్ కాలనీ తదితర పంచాయతీల్లో ఓటింగ్ వేసే విధానాన్ని, ఓటింగ్ వేసిన తర్వాత వీవీ ప్యాడ్‌ల ద్వారా వచ్చే రశీదులు తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ నెల 8వ తేదీ వరకు మండలంలోని 18 పంచాయతీల్లో రోజువారీ మూడు పంచాయతీల చొప్పున అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఓటర్లతో ప్రాక్టీస్ చేయించి వారి ఓటు ఏ విధంగా పడుతుందని, వారు నిర్ణయించుకున్న గుర్తుకు ఓటు పడుతుందా లేదా అనే అంశాలపై వారికి రశీదులను క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సత్యనారాయణ, రఫీబేగం, ఆనంద్, వాసిరెడ్డి మురళి, కిషోర్, సురేష్, అమర్, రామకృష్ణ, బోసు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి

### - పూలమాల వేసి నివాళులర్పించిన లేళ్ల వెంకటరెడ్డి

**జూలూరుపాడు, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:**



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని మండల కేంద్రమైన జూలూరుపాడులో ఘనంగా నిర్వహించారు. పాపకొల్లు క్రాస్‌రోడ్‌లో ఉన్న వైఎస్ విగ్రహానికి సహకార సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి చేతుల మీదుగా పూలమాల వేసి నివాళులర్పించారు. ఆరు సార్లు ఎమ్మెల్యేగా నాలుగు సార్లు ఎంపీగా, ఓటమి లేకుండా గెలిచిన నాయకుడు వైఎస్ఆర్ అని అన్నారు. ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, ఆరోగ్యశ్రీ జలయజ్ఞం ఉచిత విద్యుత్, పావలా వడ్డీ ఇందిరమ్మ ఇళ్లు లాంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూధన్ రావు, ధరావత్ రాంబాబు, లచ్చు నాయక్, సాయిల రమేష్, పోతురాజు నాగరాజు, కోట కుమాఠ్‌లు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ సంస్థ జిల్లా కమిటీ సమావేశం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:**



కొత్తగూడెంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జిల్లా కమిటీ సమావేశాన్ని స్థానిక గణేష్ టెంపుల్ ఏరియాలో నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు వీరభద్రం సూచన మేరకు రాష్ట్ర కార్యదర్శి ముత్యాల క్రాంతి నాయుడు, జిల్లా అధ్యక్షుడు బరిగెల భూపేష్ కుమార్ జిల్లా కమిటీ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాలొనగని సంస్థ క్యాపులు, టీ షర్టులను ఆవిష్కరించి జిల్లా కమిటీ సభ్యులకు ఇవ్వడం జరిగింది. భద్రాచలం పట్టణ అధ్యక్షుడు ధర్మారావు, మణుగూరు పట్టణ అధ్యక్షుడు జక్కుల సైదా బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామర్ల సమ్మయ్య, ఉమాకాంత్, సైదులు, వికాస్‌లు పాల్గొన్నారు.

## ముస్లీం మైనార్టీలకు కేసీఆర్ మోసం చేశాడు

**చంద్రుగొండ, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:**
ముస్లీం మైనార్టీలకు ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేశాడని కాంగ్రెస్ పార్టీ అనుబంధ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్‌ఖాన్ విమర్శించారు. మండలంలోని అయ్యన్నపాలెం గ్రామంలో లక్ష్యా గార్డెన్స్‌లో శనివారం జరిగిన అశ్వారావుపేట నియోజకవర్గస్థాయి మైనార్టీల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని ఎన్నికల హామీ ఇచ్చిన కేసీఆర్ ఆ వాగ్దానాన్ని విమర్శించడం శోచనీయమన్నారు. షాదీఖానాలు, ఉర్దఘర్‌ల నిర్మాణాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ప్రత్యేక నిధుల కేటాయింపు లేదన్నారు. ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పలహారంలో ఒకటి అర రుణాలు ఇవ్వడం ఏమిటన్నారు. ముస్లీంలకు రాజకీయ ప్రాధానయత కల్పించాలన్నారు. చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం అవకాశం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ముస్లీంలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఈ సమావేశంలో సర్దార్, అహెమద్, ఎండీ అన్వర్, అంజుం, బాబు, సుభాని, మహ్మద్ జానీ, సాబీర్ హుస్సేన్, దస్తగిరీ, వసీం, బషీర్, సలీం, ఇమ్రాన్‌లు పాల్గొన్నారు.

# రద్దు చేసిన రైళ్లను పునరుద్ధరించాలి

**- ప్రజల ప్రయాణ కష్టాలపై రైల్వేశాఖ, ప్రభుత్వం స్పందించదా**

**- సింగరేణి, విజయవాడ రైలు సర్వీసులను తక్షణమే పునరుద్ధరించాలి**

**- సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా**




**కొత్తగూడెం, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:** కొత్తగూడెం, మణుగూరు స్టేషన్ల నుంచి రద్దు చేసిన నాలుగు రైల్వే సర్వీసులను తక్షణమే పునరుద్దరించి ప్రజల ప్రయాణ కష్టాలు తీర్చాలని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. భద్రాచలం రోడ్ కొత్తగూడెం, మణుగూరు రైల్వే స్టేషన్ల నుంచి రద్దు చేసిన సింగరేణి, విజయవాడ, డోర్నకల్, కాజీపేట రైళ్లను పునరుద్దరించడంతో పాటు తిరుపతి, కొవ్వూరు రైల్వే సర్వీసులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ... రైళ్ల రద్దుతో సింగరేణి కార్మిక కుటుంబాలు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపార వర్గాలు, సామాన్యులు, పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారని అన్నారు. రైళ్ల రద్దు చేసి నెలలు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని విమర్శించారు. రైళ్ల రద్దుపై ఈ ప్రాంత ఎంపీలు, ఎమ్మెల్యేలు గొంతు విప్పాలని డిమాండ్ చేశారు. రైళ్లను రైల్వే స్టేషన్లను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టే విషయంలో



దూకుడు ప్రదర్శిస్తున్న కేంద్రం వాటిని అభివృద్ధి చేయడంలో శ్రద్ధలేదన్నారు. కరోనా సాకుతో వందలాది రైల్వే సర్వీసులను రద్దు చేసి అప్పటికీ ఆ రద్దును కొనసాగిస్తుంటే ఇక్కడి ప్రజా ప్రతినిధులకు చీమ కుట్టినట్లైనా లేదని విమర్శించారు. కేంద్రంతో లాలూచిపడి, స్వప్రయోజనాల కోసం మోడీ ముందు మోకరిల్లుతున్నారే తప్ప ప్రజల కస్టాలను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా మాట్లాడుతూ... కొత్తగూడెం, మణుగూరు రైల్వే స్టేషన్ల నుంచి సింగరేణి, విజయవాడ, ఖాజీపేట, డోర్నకల్ తదితర రైళ్లను రద్దు చేసి నెలలు గడుస్తున్నప్పటికీ ఎంపీలు, ఎమ్మెల్యేలు నోరుమెదపరెందుకని ప్రశ్నించారు. భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్ ద్వారా రైల్వేశాఖకు బొగ్గు రవాణా, ప్రజారవాణా ద్వారా ఏడాదికి రూ.వెయ్యి కోట్లకు పైగా ఆదాయం సమకూరుతోందని, పెద్ద మొత్తంలో ఆదాయం దండుకుంటున్న రైల్వేశాఖ స్టేషన్ అభివృద్ధి, రైల్వే పునరుద్దరణలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు. రైళ్లను పునరుద్దరించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని, అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. అనంతరం రైల్వే అధికారులకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, గనిగండ్ల వీరస్వామి, భూక్యా శ్రీనివాస్, ఎస్‌కే ఫహీమ్, నాయకులు మాచర్ల శ్రీనివాస్, చింతాల రాజు, పోగుల కోటేశ్వరరావు, పొరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సందెబోయిన శ్రీనివాస్, అబ్బులు, విజయలక్ష్మి, షాహీన్, ఖయ్యూం, షమీమ్, భాగం మహేశ్వరరావు, బత్తుల నాగరాజు, నర్సింహారావు, కత్తెర రవీందర్, కొచ్చెర్ల జోసెఫ్, రాచర్ల శ్యాం పాల్గొన్నారు.



## ఓటరు దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన వెంటనే పూర్తి చేస్తాం

**- కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:** ఓటరు దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన వెంటనే పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ హైదరాబాద్ జీహెచ్‌ఎంసీ కార్యాలయం నుంచి పాల్గొన్నారు. జిల్లాలో ఫారం 6,7,8లకు 26 వేల ధరఖాస్తులు వచ్చాని, వాటిలో 11 వేలు విచారణ పూర్తి కాగా మిగిలిన 15 వేలు ధరఖాస్తులు విచారణ ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతీ నియోజకవర్గ పరిదిలో 18 సంవత్సరాలు నిండిన యువతను లక్ష్యంగా చేసుకొని పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమానికి వచ్చిన ప్రతీ ధరఖాస్తును పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, ఆర్డీవోలు శిరీష, మంగీలాల్, ఎస్‌డీసీ కాశయ్యలు పాల్గొన్నారు.

## 4 నుంచి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ

**-పినపాక సిట్టింగ్ ఎమ్మెల్యే రేగా ఓటమే కాంగ్రెస్ లక్ష్యం**

**-మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్02 :**



ఈనెల 4 నుంచి గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పినపాక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో పినపాక సిట్టింగ్ ఎమ్మెల్యే రేగా కాంతారావును ఓడించటమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి కట్టుగా పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. పినపాక నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా రేగా వైఫల్యం చెందారని పాయం ఆరోపించారు. తన హయాంలో మంజూరు చేసిన పనులు ఇప్పటి వరకు పూర్తి చేయలేదన్నారు. మూడు పదవులు ఉండి కూడి ఒక్క పైసా నిధులు నియోజకవర్గ అభివృద్ధికి తేలేక పోవటమే ఆయన ఆసమర్ధతను సూచిస్తూన్నాయని, ఎట్టి పరిస్థితుల్లో కాంతారావును సాగనంపాల్సిదే అన్నారు. ఆయన అనుచరులు నియోజకవర్గంలో ప్రజాస్వామ్య వ్యవస్థను ఆపహాస్యం చేస్తున్నారని వారి అరాచక పాలనకు చరమగీతం పాడాలన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్స్ అన్ని అమలు జరిగేలా చేయగలిగితే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 4 నుంచి పినపాక నియోజకవర్గంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన ప్రకటించారు. మణుగూరు మున్సిపాలిటీలో మొదలయ్యే ఈ కార్యక్రమంలో వరంగల్, చేవెళ్ల డిక్లరేషన్స్‌తో పాటు అభయ హస్తంపై కూడా విస్తృత ప్రచారం నిర్వహిస్తామన్నారు. పీసీసీ నిర్ణయానికి లోబడి అధిష్టానం ఎవరికి టికెట్ కేటాయించిన కాంగ్రెస్ గెలుపుకు శక్తి వంచన లేకుండా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కేవీ రావు, సామా శ్రీనివాసరెడ్డి, తరుణ్‌రెడ్డి, సుబ్బారెడ్డి, జీవరత్నం, వెంకట్రావు గౌడ్, కనకయ్య, బాజీ, తాటి భిక్షం, నూరుద్ధీన్, పాలమూరి రాజు, సాంబశివరావు, పాల్వంచ రాములు, మాదాడి సురేష్, బల్లెం సురేష్, చింతల కృష్ణ, సూర రాజు పాల్గొన్నారు.



## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.




## ఫిల్టర్‌బెడ్లను సందర్శించిన అధికారులు



**కొత్తగూడెం, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల సమస్యలపై 2,3 ఇంక్లైనన ఫిల్టర్‌బెడ్లను సివిల్ ఏజీఎం రామకృష్ణ సందర్శించారు. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్‌తో కలిసి వాటర్ పొజిషన్, పంపుల పొజిషన్, మ్యాన్ పవర్, ఉద్యోగులకు సంబంధించిన విషయాలపై సివిల్ పిట్ సెక్రటరీ ద్వారా తెలుసుకొని సమస్యలపై చర్చించారు. అనంతరం రామవరం, త్రీ ఇంక్లైన్ ఏరియాలకు సరిపడా వాటర్ సప్లై అవుతుందా అని అడిగి తెలుసుకున్నారు. రాబోయే రోజుల్లో వాటర్ సమస్య రాకుండా చూసే విధంగా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ ఇంజనీర్ అచ్యుత రామయ్య, రాజారాం, మర్రి శ్రీనివాస్, శనిగరపు కుమార్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, రహీం, చిట్టిబాబు, జగదీష్, ప్రదీప్, ఏడుకొండలు, భాను, కమల్ పాల్గొన్నారు.

## గృహలక్ష్మి దరఖాస్తుల పరిశీలన

**చుంచుపల్లి, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:** మండలంలోని పోలింగ్ బూత్‌లు, గృహలక్ష్మి ధరఖాస్తులపై ఆర్డీవో శిరీష విస్త్రత పర్యటన నిర్వహించారు. ఓటర్ల దినోత్సవం సందర్భంగా 31వ సెక్టార్‌లో మొత్తం 9 పోలింగ్ బూతులను రెవెన్యూ డివిజనల్ అధికారిణి పరిశీలించి తనిఖీ చేశారు. 6,7,8 ఫారాల కోసం వస్తున్నటువంటి ధరఖాస్తులను, సంబంధిత బూత్ లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామవరంలోని పోలింగ్ బూత్‌లు, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, పెనగడపలోని 3 పోలింగ్ బూత్‌లను మొత్తం 9 కేంద్రాలను ఆమె తనిఖీ చేసి అధికారులకు తగు సూచనలు, సలహాలు చేశారు. గృహలక్ష్మి పథకం కోసం వస్తున్న నాన్ ఎస్టీలకు సంబంధించిన ధరఖాస్తు దారుల గృహాలను సందర్శించి వారి ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో గుంటి



సత్యనారాయణ, ఉప తహసీల్దార్ తిరుమల, జూనియర్ సహాయకులు హనుమంతు, హనుమంతరావు, పాషా, బీఎల్‌వోలు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లను అక్కున చేర్చుకున్న సీఎం కేసీఆర్




## -రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రేషన్ డీలర్‌కు గుర్తింపు లభించిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ వారిని అక్కున చేర్చుకుని వారి సమస్యలను పరిష్కరిస్తూ కమిషన్‌ను రెట్టింపు చేశారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఖమ్మం అల్లిపురం మినీ ఫంక్షన్ హాల్ నందు అసెంబ్లీ నియోజవకర్గ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ పాల్గొని, మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో క్వింటకు రూ.20 ఉండగా తెలంగాణ ప్రభుత్వం మొదటిసారి ఎన్నికైన నాడు రూ.70కి పెంచారని, అనంతరం ఆగస్టు నెలలో రూ.140కి పెంచుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయించి అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది అదనంగా రూ.139కోట్ల భారం పడినప్పటికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు మెట్రిక్ టన్నుకు రూ.200 కమీషన్ ఉండేదని, ఆ కమీషన్‌ను కేసీఆర్ సర్కార్ రూ.1400లకు పెంచిందన్నారు. రాష్ట్రంలోని 90.05లక్షల కార్డుల్లో దాదాపు 35.56 లక్షల కార్డుల్లోని 91 లక్షల మందికి రాష్ట్ర ప్రభుత్వమే సొంతంగా ఒక్కొక్కరికి ఆరు కిలలో చొప్పున అందించడంతో పాటు కేంద్ర ప్రభుత్వ కార్డులకు సైతం అదనంగా కిలోను కేటాయిస్తున్నామన్నారు. కమీషన్ సైతం కేంద్రం పెంచకున్నా రాష్ట్ర ప్రభుత్వం పెంచి అందిస్తున్నామన్నారు. కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా మీ ద్వారా ప్రతి పేద ఇంటికి బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ చేయగలిగామన్నారు. సెప్టెంబర్ 8వ తేదీకి మంత్రి పదవి బాధ్యతలు చేపట్టి 4 ఏళ్లు పూర్తి చేసుకుని 5వ ఎడుకి వెళ్తున్న, గడిచిన నాలుగేళ్లలో నాలుగు దిక్కులు అద్భుతంగా అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. రేషన్ డిలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఇబ్రహీం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్ మక్బూల్, చామాకురి వెంకన్న, నాయకులు పరమేష్, నాయకులు మోటమర్రి చంద్రశేఖర్‌రావు, ఏకే శేకర్, గోళ్ళ మురళీ, లగిశెట్టి వెంకటేశ్వర్లు, సుధాకర్, బిచ్చు, ఉమామహేశ్వరరావు, వి.బాబు, శంకర్, కార్యదర్శి ఎస్.మహేశ్, కోశాధికారి బాబు, షేక్ జానీమియా, ఆర్.రాంబాబు, సిహెచ్.ఉపేందర్, జి.వీర భద్రయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, షేర్ ఉస్మాన్, షేక్ బాజామియా తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ కోల్ అదాలత్ విజయవంతం



**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:** భద్రాచలం కోర్టు నందు ఆదివారం ఫ్రీ లోక్ అదాలత్‌ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఈనెల 9న జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున అదే రోజు అన్ని కేసులు రాజీ చేయడానికి సమయం పడుతుంది కాబట్టి ఆదివారం కూడా వెసులుబాటు కల్పిస్తూ డ్రంకెన్ డ్రైవ్ కేసులకి రూ.1000 గాను రూ.500, పెట్టీ కేసులకు 200 గాను రూ.50 తగ్గిస్తూ మిగతా జరిమానా కేసులు కూడా సాధ్యమైనంత వరకు తగ్గిస్తూ కేసులను ఎక్కువ మొత్తంలో చేసి ప్రజలకు డబ్బు, సమయం ఆదా అయ్యేలా భద్రాచలం ఇంచార్జి జడ్జి ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కే.నవీన్, ట్రెజరర్ ఎస్.సతీష్, లోక్ అదాలత్ మెంబర్ ఎస్.మల్లేష్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ లాయర్ బీ.శారద, అసిస్టెంట్ గవర్నమెంట్ లాయర్ సాంబ దుర్గాభయ్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## పార్కింగ్‌తో కూడిన సోలార్ షెడ్‌ను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ప్రప్రథమంగా ఖమ్మం జిల్లా కార్యాలయాలలో రూ.1.58 కోట్లతో ఏర్పాటు చేసిన 200కేడబ్ల్యూ సామర్థ్యం కలిగిన సోలార్ పార్కింగ్ షెడ్‌ను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఐడిఓసిలో అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్ కొరకు సోలార్ షెడ్ తోపాటు, 200 కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్, గ్రిడ్‌కు అనుసంధాన ప్రక్రియను ఎంపి వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, జిల్లా కలెక్టర్ గౌతమ్ స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మానం చేసిన ఐడిఓసిలలో ఖమ్మం జిల్లాలో మొట్టమొదటగా పైలట్ ప్రాజెక్టుగా సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని రూపొందించామని, మనలను ఆదర్శంగా తీసుకుని నేడు పలు కలెక్టరేట్‌లు ఖమ్మం విధానంను ఆచరిస్తున్నారని అన్నారు. 200కిలో వాట్ సోలార్ పవర్ ప్లాంట్‌తో రోజుకు 800 నుండి 1000 యూనిట్ల పవర్ ఉత్పత్తి అవుతుందని, ఇట్టి ప్లాంట్ ఉత్పత్తి పవర్‌ని ఐడిఎసి అవసరాలకు ఉపయోగించనున్నట్లు, ఐడిఓసి అవసరాలకు పోనూ మిగిలిన పవర్, గ్రిడ్ అనుసంధానంతో గ్రిడ్‌కు వెళ్తుందని, దీనితో విద్యుత్ నికర వినియోగానికి మాత్రమే బిల్లు వస్తుందని, ఇది తెలంగాణ ప్రభుత్వం సాధించిన మరో విజయం అన్నారు. సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో నెలకు సుమారు 80వేల నుండి రూ.లక్ష వరకు విద్యుత్ చార్జీలు ఆదా అవుతాయని ఆయన తెలిపారు.

# లక్షలు మింగిన వ్యవసాయాధికారి..?

**దశాబ్ది వారోత్సవాల డబ్బులు సైతం సొంత ఖాతాలోకి**

**క్లస్టర్‌కి రూ.80వేలు నొక్కినట్టు విమర్శలు**

**సీజన్ సీజన్‌కి లక్షలు పిండుతున్నట్లు ఆరోపణలు**

**చోద్యం చూస్తున్న జిల్లా అధికారులు**




**ప్రభాతవార్త చింతకాని సెప్టెంబర్ 02** మండలంలో ఓ అధికారిని చూస్తే అయ్యో పాపం అనిపిస్తుంది. ఆ అధికారి మన దగ్గరకు వస్తే మాత్రం మన జేబులో ఉన్న 100 రూపాయలు తీసి ఇవ్వాలనిపిస్తుంది. కాని అట్టి అధికారికి మాత్రం నెలకి జీతం వేలల్లో వస్తుంది. అయినా అవి సరిపోవడం లేదేమో తెలియదు గాని నటన జీవితానికి అలవాటు పడినట్లు ఉంది అధికారి వ్యవహారం. అలా నటనలోనే ఉంటూ లక్షల రూపాయలను జేబులు నింపుకుంటునన్నట్టు బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన దశాబ్ది వారోత్సవాల్లో భాగమైన రైతు సంబరాల పండుగను ఘనంగా నిర్వహించాలని, పల్లెల్లో రైతులందరూ సామూహికంగా వనభోజనాలు చేయాలని, చెరువుల దగ్గర సదుపాయం కల్పించాలని ఆదేశించారు. దానికి ప్రభుత్వం కావల్సిన నిధిని ఒక్కొక్క క్లస్టర్ పరిధిలో 80 వేల రూపాయల వరకు కేటాయించింది. కాని ఆ డబ్బును రైతు వారోత్సవాలకు ఉపయోగించకుండా రైతు దగ్గరనే వసూలు చేసి తూతూ మంత్రంగా జరిపించి చేతులు దులుపుకున్నారు. కాని ప్రభుత్వం కేటాయించినటువంటి క్లస్టర్ ఒకనకంటికి రూ. 80 వేల రూపాయలను ఓ వ్యవసాయాధికారి తనసొంత అకౌంట్లో వేసుకుని ఏమీ తెలియనట్టుగా దర్జాగా ఎంజాయ్ చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కస్టర్‌లో రైతు సంబరాల డబ్బులు ఇంకా రాలేదని, ప్రభుత్వం ఇంకా పంపించలేదని, అవి వచ్చినా 'మీకు ఇచ్చేది లేదు' అని బుకాయిస్తున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు,

మండలంలోని ఆరు క్లస్టర్ల పరిధిలో సుమారు ఐదు లక్షల రూపాయలు తన సొంతఖాతాలో జ మ చేసుకుని ఏ మాత్రం ఖర్చు పెట్టకుండా అం దిన కాడికి దండుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. నాగిలిగొండ, తిమ్మినేనిపాలెం గ్రామాలకు చెందిన నూతన షాపు అనుమతి కోసం ఒక్కొక్క షాపునకు రూ.90 వేలు చొప్పున డిమాండ్ చేసి అడ్వాన్సుగా 60 వేలు తీసుకు న్నాడని, ఇదంతా మండల కేంద్రానికి చెందిన ఓ షాపు యాజమాని మధ్యవర్తిత్వంతోనే ఆ డబ్బులు ముట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రబీ, ఖరీఫ్ సీజన్‌లో కనీసం రైతులకు ఇవ్వవలసిన సలహాలు, సూచనలు భూ పంటలపై సమగ్ర అవగాహన సదస్సులు చేయాల్సింది పోయి అలా అందిన కాడికి దండుకుంటున్న దుస్థితి నెలకొంది. ప్రతి సీజన్‌కు షాపుల దగ్గర లక్షల రూపాయలు బెదిరించి వసూలు చేస్తున్నాడనే విమర్శలు ఉన్నాయి. ఇంత అవినీతి, అక్రమానికి పాల్పడుతున్నా పై అధికారులు పట్టించుకోవడం లేదని, కిందస్థాయి నుంచి పై స్థాయి వరకు ముడుపులు అందుతున్నాయనే నోరు మెదపడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వ్యవసాయాధికారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## వైఎస్ఆర్ సేవలు స్ఫూర్తిదాయకం

### -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** దివంగత నేత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు స్ఫూర్తి దాయకమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. శనివారం వైఎస్ఆర్ 14వ వర్ధంతిని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు, ఖమ్మం నియోజకవర్గ పీసీసీ సభ్యులు మహ్మద్ జావేద్‌లు వైఎస్ఆర్ చిత్రపటానికి వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి, ఉమ్మడి గుండెల్లో చిరస్థాయిగా నిలాచారిని కొనియాడారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వైఎస్ఆర్ స్ఫూర్తితో ముందుకు పోవాలని అన్నారు. అనంతరం నగరంలోని రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ పిసిసి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, టీపీసీసీ అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, ఖమ్మం నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజెంట్స్ ఇంచార్జ్, మాజీ ముదిగొండ జెడ్పీటీసీ పసుపులేటి మలీదు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్‌లో 50కుటుంబాలు చేరిక

**- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్02 :*



మణుగూరు మున్సిపాలిటీలోని ఆదర్శనగర్‌నందు కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాల వారు శనివారం ప్రభుత్వం విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్ రేగా అందరికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంవోను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్02 :*



సింగరేణి ప్రధాన ఆస్పత్రి నూతన సీఎంవోగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పి. సుజాతను మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి. ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో నాయకులు కలిసినట్లు శనివారం తెలిపారు. ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఎంవో డాక్టర్ పి.సుజాతను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసినట్లు తెలిపారు.

## 6న ఎంజెఎఫ్‌మహాధర్నా జయప్రదం చేయాలి

**- జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్02 :*

ఈనెల 6న దళిత జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎంజెఎఫ్ మహాధర్నా నిర్వహిస్తుందని పెద్ద ఎత్తున జర్నలిస్టులు పాల్గొని జయప్రదం చేయాలని మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు అన్నారు.ఆయన శనివారం మణుగూరు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నందు జరిగిన ఎంజెఎఫ్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మాదిగ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే మహా ధర్నాను విజయవంతం చేయాని కోరారు. మహాధర్నాకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ హాజరవుతారని ఆయన తెలిపారు. అనంతరం మణుగూరు డవిజన్ ఎంజెఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు, కనుకు రమేష్, కొడారి వెంకటేశ్వర్లు, ప్రసాద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# విజయం మనదే

**-ఒకే కుటుంబంలా అందరూ కలిసి పని చేయాలి**

**-మణుగూరు పట్టణంలో బీఆర్ఎస్ ఆఫీసు ప్రారంభించిన ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**



*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్02 :*

వచ్చే ఎన్నికల్లో విజయం మనదే అని, గులాబీ సైనికులు అందరూ ఒకే కుటుంబంలా పనిచేయాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు పట్టణం సురక్షా బస్టాండ్ సమీపంలోని శేషగిరినగర్ గ్రామంలో నూతనంగా బీఆర్ఎస్ పార్టీ ఆఫీసును ప్రారంభించి మాట్లాడారు. ప్రజల ఆశయం సాధన కోసం పనిచేసే పార్టీని మాత్రమే ప్రజలు కోరుకుంటున్నారని, ఇందుకు అన్ని అర్హతలు బీఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉన్నాయని అన్నారు. మంచి క్రమశిక్షణగల పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. అందరూ నాయకులు, కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పని చేయాలని అన్నారు. తొలుత ప్రభుత్వ విప్ రేగా పార్టీ జెండాను ఆవిష్కరించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు రేగాకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, అబీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, తుంగల చంద్రకళ, రమ,వేముల లక్ష్మయ్య, వేమూరి రఘు, దాసరి వెంకట్, మండల. పట్టణ బీఆరఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూపై మెడికల్ కాలేజ్ వైద్యబృందం దర్యాప్తు

*కరకగూడెం,సెప్టెంబర్02,ప్రభాతవార్త.*



కరకగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని కరకగూడెం,సీతారామపురం గ్రామాలలో వరుసగా జరుగుతున్న డెంగ్యూ మరణాలపై శనివారం కొత్తగూడెం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్యబృందం దర్యాప్తు చేశారు.వైద్యబృందం గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ జ్వరంతో బాధపడుతున్న ఏడుగురి రక్త నమూనాలను సేకరించారు.వారిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యపరీక్షలు చేయించుకోవాలని సూచించారు.సీజనల్ వ్యాధులు మలేరియా,టైఫాయిడ్,డెంగ్యూ జ్వరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని,ఇంటిచుట్టూ,పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని,నీరు నిల్వవుండకుండా జాగ్రత్తలు పాటించాలని,దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని,కాచి వడబోసిన నీటిని తాగాలని గ్రామస్తులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ మధు,మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ కమ్యూనిటి మెడిసిన్ డాక్టర్ మోకాళ్ళ వెంకటేశ్వరరావు,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ జనరల్ మెడిసిన్ డాక్టర్ పుష్పలత,అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మైక్రో బయాలజి డిపార్ట్‌మెంట్ డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్లా అన్సారీ,జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆఫ్ మలేరియా డాక్టర్ స్పందన,ఏఎన్ఎంలు,హెల్త్ అసిస్టెంట్‌లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్సార్

*అశ్వాపురం,సెప్టెంబర్02,ప్రభాతవార్త.*

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యం నెలకొల్పి అనేక సంక్షేమ పథకాలు అమలుజరిపి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తిగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.శనివారం వైఎస్సార్ 14వ వర్ధంతిని మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు,రైతుల రుణమాఫీ,విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్,ఆరోగ్యశ్రీ,104మరియు108వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి పేదలగుండెల్లో కొలువైన మహానేత అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,తూము వీరరాఘవులు,బచ్చు వెంకటరమణ,నర్సింహారావు,ఎస్‌కే మోసిన్,మానాది సైదులు,చింతా రవి,ఆటో నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.జె.ఎఫ్ పినపాక నియోజకవర్గం అధ్యక్షుడిగా కొడారి

*అశ్వాపురం,సెప్టెంబర్02,ప్రభాతవార్త.*



మాదిగ జర్నలిస్టు ఫోరం పినపాక నియోజకవర్గం అధ్యక్షుడిగా కొడారి వెంకటేశ్వర్లును ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. శనివారం మణుగూరులో నిర్వహించిన మాదిగ జర్నలిస్టు ఫోరం సమావేశంలో జిల్లా కన్వీనర్ కనుకు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెంగపొంగు సైదులు నియోజకవర్గ కమిటిని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఉపాధ్యక్షులుగా కనుకు రమేష్,గద్దల ఏడుకొండలు,కార్యదర్శిగా పొడుతూరి ప్రసాద్,సహాయ కార్యదర్శిగా ములకలపల్లి గోపీనాద్,కోశాధికారిగా మచ్చ సురేష్,ప్రచార కార్యదర్శిగా గొల్లపల్లి నరేష్,కార్యవర్గసభ్యులుగా తోకల మోహన్‌రావు,మచ్చ పృధ్వి,దానూరి శ్రీనివాస్,అవులూరి వంశీ,నత్రంపల్లి సారయ్య,ఇల్లందుల సురేష్,లంజపల్లి ముత్యాలరావు,శంకర్,తోకల సాయికుమార్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు కొడారి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని,ఈ నెల 6న హైదరాబాద్‌లో జరిగే మహాసభను విజయవంతం చేసేందుకు సభ్యులందరూ సహకరించాలని కోరారు.

## వైఎస్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలి : ఊకంటి

*మంచుపల్లి, సెప్టెంబర్ 2 - ప్రభాతవార్త:*

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర నాయకుడు ఊకంటి గోపాలరావు, నాగ సీతారాములు, ఆళ్ల మురళి కోరారు. 14వ వర్ధంతి సందర్భంగా మండలంలోని విద్యానగర్ పంచాయతీలో ఉన్న పొంగులేటి క్యాంపు కార్యాలయంలో వైఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని 2004లో అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత వైఎస్ఆర్‌కి దక్కుతుందని అన్నారు. అంతేకాకుండా వైఎస్ ముఖ్యమంత్రి అయిన తర్వాత పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత వైఎస్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాండ్ర నాగబాబు, సత్యనారాయణ, రెడ్డి దేవరగట్ల ప్రసాద్, నరసింహారెడ్డి, సాయి, సమ్మయ్య, కమర్, దుర్గా రాశి సతీష్, నిరంజన్‌రెడ్డి, సిమట నాగేశ్వరరావు, ఖలీల్, గోరె బాబు తదితరులు పాల్గొన్నారు.

# టోల్ ప్లాజాకి భూములు ఇవ్వం

**-టోల్ ప్లాజాని వేరే ప్రదేశానికి మార్చాలని వేడుకోలు**

<u>టేకులపల్లి, ప్రభాతవార్త:</u>

ప్రాణాలు సైతం వదిలేస్తాము కానీ భూములు ఇచ్చే ప్రసక్తే లేదని 32మంది రైతులు తెగేసి చెప్పున్నారు. ఎన్‌హెచ్ 930పి రహాదారి విస్తరణ పనులలో భాగంగా సులానగర్ సమీపాన టోల్ గేట్ ప్లాజా నిర్మించడానికి 30 నుండి 40 ఎకరాల వరకు వ్యవసాయ భూమి అవసరం ఉండటంతో భూమిని కలిగి ఉన్న రైతులు ఇవ్వడానికి అంగీకరించడం లేదు. కానీ స్థానిక తహాశీల్దార్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇవ్వాల్సిందేనని రైతులను బేదిరిస్తున్నట్లు బాదితులు ఆరోపించారు. భూములను కోల్పోతున్న రైతులు మాత్రం మాకు వేరు మార్గం లేదని ఈ భూమిని వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని మా పిల్లలను చదివించుకుంటున్నామని, భూములు కోల్పోతే జీవించడం ఎలా అని అధికారులను, ప్రజా ప్రతినిధులను బాధిత రైతులు ప్రశ్నిస్తున్నారు.. మా తాతల కాలం నుడి ఈ



భూములను నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని మా భూములను మేము ఇచ్చే పరిస్థితిలో లేమని మరో చోట టోల్‌ప్లాజా ఏర్పాటు చేసుకోవాలని బాదిత రైతులు, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. మాకు ఇప్పటి వరకు ఎటువంటి సమాచారం కానీ నోటిసులు కానీ ఇవ్వకుండా సర్వే చేయడానికి మా భూములపై రెవిన్యూ అధికారులు వస్తున్నారని ఇదెక్కడి న్యాయం.. ఇదెక్కడి పాలన అని బాధితులు తలలు పట్టుకుంటున్నారు.





**- నాన్ ట్రైబ్స్ అని అధికారులు పట్టించుకోవడం లేదు..బొడ్డు ఆశోక్**

మా కుటుంబానికి మూడు ఎకరాల వ్యవసాయ భూమి మాత్రమే ఉందని దానిని టోల్‌గేట్ ప్లాజా కింద ఇవ్వాల్సిందేనని టోల్ గేట్‌ప్లాజాకి అడ్డుపడుతున్నావని తహాశీల్ధార్ పట్టించుకోవడం లేదని ఆరోపించారు.

**ఎక్కడికి వెళ్లి బతకలేము.. ధరావత్ బాలునాయక్**

మా తాతలు మా నాన్నలు మేము మా పిల్లలు ఈ భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని ఈ భూమిని కోల్పోతే ఎక్కడికి వెళ్లాలో ఏ పని చేయాలో తెలియడం లేదని.





## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం

<u>టేకులపల్లి, ప్రభాతవార్త:</u>



తెలంగాణ రాష్ట్ర గిరిజన సమాఖ్యం ఆధ్వర్యంలో శనివారం అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి వినతిపత్రంను పలువురు సంఘ నాయకులు ఇవ్వడం జరిగిందన్నారు. టేకులపల్లి ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన కార్యక్రమం చేపట్టి ఆనంతరం తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగులోత్ రాంచందర్‌నాయక్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ సారి అధికారంలోకి వచ్చిన రాష్ట్రంలో దాదాపు 40లక్షల జనాభా కలిగిన ఆదివాసి గిరిజనులకు అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, ఆవి అమలుకు నోచుకోలేదన్నారు. ఈ సారి ప్రభుత్వానికి ఆదివాసి గిరిజన ఓట్లు అవసం లేదా.. తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసి గిరిజన బంధును ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తళితుల మాదిరిగా గిరిజనులకు 10లక్షలు గిరిజన బంధు ఇస్తామని హైద్రాబాద్‌లో జరిగిన భావన ప్రారంభోత్స ఆత్మీయ బహిరంగ సభలో ముఖ్యమంత్రి తెలిపారన్నారు. నేటికి అమలు చేయలేదని దళిత కుటుంబాలకు కూడా అందరికి దళిత బంధు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. తెలంగాణ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పిలుపులో భాగంగా నిరసన వినతిపత్రాన్ని అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గుగులోత్ శ్రీను, మండల కార్యవర్గ సభ్యుడు ఐతా శ్రీరాములు, రమేష్,సతీష్,లక్ష్మణ్ పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా రక్తదానం



<u>*తల్లాడ, సెప్టెంబర్ 02, ప్రభాతవార్త*</u>

జనసేన అధినేత, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శనివారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జనసేన తల్లాడ మండల అధ్యక్షులు తెనాలి దినేష్ ప్రారంభించారు. తొలుత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పిన్నిశెట్టి కృష్ణయ్య, వరికొల్లి కళ్యాణ్, షేక్ నాని, బాలాజి, రక్తదాతలు వంశీ, శ్రీకాంత్, సతీష్, వెంకటేష్, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసిన గౌడ సంఘం నాయకులు



<u>*నకిరేకల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త :*</u>

నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామంలో గౌడ సంఘం కమ్యూనిటి హాల్ బిల్డింగ్ నిర్మాణంకు మొదటి విడత మంజూరైన రూ.10లక్షలతో బిల్డింగ్ స్లాబ్ పనులు పూర్తి చేయగా మిగిలిన పనుల పూర్తి చేసేందుకు బిఆర్ఎస్ నాయకులు గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను కలిసి మరొక రూ.10లక్షలు కోరగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మంజూరు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు, గౌడ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు వనం చందర్‌రావు, ఎంపిటిసి ఇమడపాక లక్ష్మి వెంకన్న, దోసపాటి వెంకటనారాయణ, జిల్లా జానయ్య, గోనె నర్సింహ్మారావు, చింతమల్ల శ్రీను, గౌడ సంఘం అధ్యక్షుడు కొప్పు నర్సయ్య, కొల్లు నర్సయ్య, కొప్పు సత్తయ్య, పుట్ట నాగయ్య, బెజవాడ లక్ష్మీనారాయణ, నాగయ్య, సైదులు, శంకర్, శ్రీను, సైదులు, జానకమ్మ తదితరులు ఉన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి



<u>టేకులపల్లి, ప్రభాతవార్త:</u>

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా టేకులపల్లి, సులానగర్‌లలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్ ఆధ్వర్యంలో విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. . కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను, ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఒకే దఫాలో రైతు రుణామాఫి, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత విద్య, మహిళల డ్వాక్రా రుణాలు, విద్యార్థులకు ఫీజులు చేసిన ఘనత వారికే దక్కుతుందని కొనియాడారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఇల్లందు నియోజకవర్గ సినియర్ నాయకులు భూక్య మంగీలాల్ నాయక్, ఎస్.సి సెల్ జిల్లా కన్వీనర్ రాసమళ్ల నరసయ్య, మహిళ అద్యక్షురాలు ఆకారపు స్వప్న, మండల ఉపాధ్యాక్షులు వీసం నరసింహారావు, ఉండేటి దేవరాజు, బల్లె ప్రకాష్, ఆంగోతు నమోదర్‌నాయక్, భూక్య లక్ష్మణ్‌నాయక్, లావుడ్యా ఆర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి



<u>*నకిరేకల్, సెప్టెంబర్ 02 ప్రభాతవార్త :*</u>

దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని నకిరేకల్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్ర పటానికి కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి యూసుఫ్, చనగాని రాజశేఖర్, వంటెపాక నక్షత్, మహేష్, వెంకటేష్, నాగరాజు, ముత్తయ్య, ప్రభు, ముత్యాలు, సంపంగి, ఎల్లేష్, పవన్, జాని, రవీందర్, ప్రసాద్, జావిద్ తదితరులు ఉన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులకు అనుమతులు ఇవ్వండి



<u>టేకులపల్లి,ప్రభాతవార్త:</u>

మండలంలోని పెట్రాంచెలక నుండి బోడు వైపు కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులకు ఫారెస్టు అధికారులు అనుమతులు ఇవ్వాలని పలు గ్రామాలకు చెందిన ప్రజలు శనివారం తెలిపారు. బోడు పరిసర ప్రాంత ప్రజల ఆధ్వర్యంలో పెట్రాంచెలక నుండి మర్రిగూడెం వరకు గత నాలుగు సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం 2వే రోడ్డు నిర్మించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. కారేపల్లితండా నుండి రామకృష్ణపూరం వరకు ఫారెస్టు అధికారుల అనుమతితో రోడ్డు నిర్మించడం జరిగిందని, మిగతా ప్రదేశాలలో రోడ్డు వేయుటకు కారేపల్లి నుండి పెట్రాంచెలక, రామకృష్ణపూరం నుండి మర్రిగూడెం క్రాస్ రోడ్డు వరకు ఫారెస్టు అధికారులు అనుమతులు లేక రహాదారుల నిర్మాణం జరగడం లేదని, దీని వలన ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని రోడ్డు నిర్మాణ పను లకు అనుమతులు ఇవ్వాలని ఇక్కడి ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో ఎట్టి నరసింహారావు, చిలువేరు చంద్రశేఖర్, సత్యం, అనిల్ సమ్మయ్య, ఉపేందర్, సురేష్, తిరుమల, వీరాలక్ష్మి, భూషమ్మ పాల్గొన్నారు.

## మైనార్టీ టీచర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

<u>*మహబూబాబాద్, సెప్టెంబర్02, ప్రభాతవార్త*</u>

మైనార్టీ సంక్షేమశాఖ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల్లో ఔట్‌సోర్సింగ్ ప్రతిపాదికన టీచర్‌పోస్టులను భర్తీ చేయుటకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి బి.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లాలో పి.జి.టి ఇంగ్లీష్‌కు జనరల్ అభ్యర్థులు, డోర్నకల్ నందు మైనార్టీ గురుకుల పాఠశాల పి.జి.టి ఇంగ్లీష్, జూనియర్ కళాశాలలో డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుకు స్త్రీలు మాత్రమే అర్హులుగా సంబందిత సబ్జెక్టుల్లో పి.జి, బి.ఈ.డితో మూడు సంవత్సరాల టీచింగ్ అనుభవం, ఏదైనా డిగ్రీ, పి.జి.డి.సి.ఏ అర్హత కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు మహబూబాబాద్ జిల్లా నివాసులై ఉండాలని, అసక్తిగల అభ్యర్థులు తమ పూర్తి బయోడెటాతోపాటు జీరాక్స్ పత్రాలతో టిఎంఆర్ఈఐఎస్ సోసైటి హైద్రాబాద్ నందు డిమోకు హాజరుకావాలని తెలిపారు.

# బూత్ కేంద్రాలను పరిశీలించిన సెక్టర్ అధికారి



దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :

ప్రజాస్వామ్య ప్రభుత్వంలో పౌరులకు ఓటు హక్కు అనేది అత్యంత విలువైనది. తమ ఓటు హక్కు ద్వారానే సమర్ధవంతమైన పాలకులను ఎన్నుకునే గొప్ప అవకాశం ఈ దేశం మనందరికి ఇచ్చింది. దీనిని ముఖ్యంగా యువకులు నిర్లక్ష్యం చేస్తున్నారని కొన్ని మేధావుల సర్వేలలో వెల్లడైంది. అందుకే తమ యొక్క హక్కును పూర్తిగా వినియోగించవలెనంటే ఓటు హక్కు అనేదది ముఖ్యమని ఎన్నికల అధికారులు, జిల్లా కలక్టర్లు, స్థానిక అధికారుల ద్వారా పదే పదే ప్రచారాలు చేస్తున్నారు. ఇందుకోసం ప్రతి ఎన్నికల బూత్ లెవల్‌లలో ప్రత్యేకంగా బిఎల్‌ఏ లను నియమించింది. వారి యొక్క పనితీరును పరిశీలన చేయడానికి కొన్ని సెక్టార్‌లుగా బూత్ లను విభజించి ఒక్కో సెక్టార్ కు ఒక మండల స్థాయి అధికారిని ఏర్పాటు చేశారు. ఈ నేపధ్యంలోనే శనివారం 19 వసెక్టార్ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తన పెక్టార్ పరిదిలో ఉన్న మందలపల్లి, అల్లిపల్లి, రంగువారిగూడెం బూత్ లను పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఓటు నమోదు వివరాల గురించి ప్రస్తావించగా ఆయన ముఖ్య విషయాలను తెలిపారు. వాటిలో ముఖ్యంగా అక్టోబర్ 1 ,2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ తమ యొక్క పేరును ఎన్నికల జాబితా లో నమోదు చేసుకొని , అమూల్యమైన ఓటు హక్కును పొందాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాలలోని ఎన్నికల బూత్ ల యందు బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉంటున్నారని, సెప్టెంబర్ 2,3 తేదీలలో కూడా ఉంటారని తెలిపారు. అప్పటికీ ఎవరైనా ఇట్టి సేవలను పొందని వారు నేరుగా సెక్టార్ అధికారిని గానీ లేదా తహశీల్దార్ కార్యాలయంలో గానీ లేదా ప్రత్యేక ఎన్నికల అధికారి కార్యలయాలలో సంప్రదించాలని తెలిపారు. అంతేగాక ఓటర్ హెల్ప్‌లైన్ మొబైల్ యాప్ ద్వారా, లేదా ఓటర్స్ వెబ్ సైట్ ద్వారా ఓటు నమోదు చేసుకోవచ్చునన్నారు. పటిష్టమైన ఓటరు జాబితా తయారుచేయాలనే సత్సకల్పంతో అధికారులు చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రతి పౌరుడు భాద్యతగా స్పందించాలని కోరారు. క్రొత్త ఓటర్లను నమోదు చేయడమే కాకుండా ఓటర్ల జాబితాలో పేర్లు తప్పుగా నమోదు కాబడినా, లేదా రెండు చోట్ల నమోదు కాబడినా, ఇతర ప్రాంతాల వారికి ఇక్కడ ఓటు హక్కు ఉన్నా, మరణించిన వారి పేర్లను, తొలగించడం, వంటి సర్దుబాటులు వివిద ఫారాల ద్వారా చేసుకోవచ్చునన్నారు. సకాలంలో అందరూ స్పందించి ఆరోగ్య వంతమైన ఎన్నికల ఓటర్ల జాబితా తయారీలో భాగస్వామ్యులు కావాలని కోరారు.





## దమ్మపేటలో వైఎస్ఆర్ జయంతి



దమ్మపేట, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేటలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేటలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కుంజా అర్జున, చిట్టి నాయన, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నగొల్లగూడెంలో హెల్త్ క్యాంప్



దమ్మపేట, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పట్వారిగూడెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నగొల్లగూడెం గ్రామంలో శనివారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి దివాకర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఆరోగ్య శిబిరం నిర్వహించి పలువురికి వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. జ్వరపీడితులను గుర్తించి రక్తనమూనాలు సేకరించారు. అనంతరం గృహ సందర్శన చేసి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దోమల నివారణ మందును పిచికారీ చేయించారు. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగాఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, బషీరుద్దీన్, అమూల్య, అర్జా, విజయ్, ఆశా కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్ఆర్‌కు ఘన నివాళి

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో మొగళ్ళపు చెన్నకేశవరావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదల ఆరాధ్యుడు, రైతు బాంధవుడు రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఆయన పేద ప్రజల గుండెచప్పుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వేముల భారతి, ఎస్‌కె పాషా, వేముల ప్రతాప్, రాజేష్, ప్రమోద్, రామారావు, శ్రీనివాసరావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గొత్తికోయల గ్రామాల్లో నాగమణి ఇందిరమ్మ పల్లెబాట



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మారుమూల అటవీప్రాంతాల్లో గల గొత్తికోయల గ్రామాల్లో టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి శనివారం పర్యటించి ఇందిరమ్మ పల్లెబాల కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని మొద్దులమడ, ఉరవలబండ, రాళ్ళవాగు, దురదపాడు, పాలవాగు, గాడ్రాల, దిబ్బగూడెం గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే సంక్షేమ పథకాలను వివరించారు. గడప గపపకు తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మా రాంబాబు, ముష్టిన శిరీష, వీర్నాల శ్రీనివాసరావు, సత్యనారాయణ, బసవరావు, మహేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎఎన్‌ఎంలకు మద్దతు తెలిపిన వగ్గెల పూజ



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

పలు డిమాండ్‌ల సాధనకై నిరవధిక సమ్మె చేస్తున్న సెకెండ్ ఎఎన్‌ఎంలను పిసిసి సభ్యురాలు వగ్గెల పూజ శనివారం దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఎన్‌ఎంల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సెకెండ్ ఎఎన్‌ఎంలు పలువురు పాల్గొన్నారు.

## గొడవలు వద్దు.. రాజీలు ముద్దు

మరిపెడ, సెప్టెంబర్02, ప్రభాతవార్త

ప్రజలు గొడవలు పెట్టుకోవద్దని, రాజీలు పడడమే మేలు అని మరిపెడ సిఐ రాజు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని సిఐ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 1 నుండి 9వ తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాత కేసులను సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం లోక్‌అదాలత్‌లు ప్రవేశపెట్టిందన్నారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, వివాహ సంబందించిన కేసులు కాంప్రమైజ్ చేసుకొని కేసులను కొట్టివేయడం జరుగుతుందన్నారు.

## ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:

సినీనటుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. జనసేన నియోజకవర్గ ఇంచార్జి డేగల రామచంద్రరావు ఆధ్వర్యంలో స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేశారు. అనంతరం త్వరలో ఎన్నికలు జరగనున్న నేపధ్యంలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతీ యువకులు తప్పని సరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలంటూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రచార రధాన్ని ప్రారంభించారు. అంతే కాకుండా పవన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలంటూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ వినోద్‌కుమార్, బాబి, రాజేష్, అయ్యప్ప, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహార వారోత్సవాలను ప్రారంభించిన ఎంపిపి



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషకాహార వారోత్స వాలను స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం ప్రారంభించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే బాలామృతం, కోడిగుడ్లు, పాలు, చిరు ధాన్యాలతో కూడిన ఆహారాన్ని అందిస్తుందని అన్నారు. అంగన్‌వాడీల కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రోజారాణి, సూపర్‌వైజర్‌లు విజయలక్ష్మి, సౌజన్య, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి





సత్తుపల్లి, సెప్టెంబర్ 2, (ప్రభాతవార్త): ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతిని నియోజకవర్గంలో మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మండలాల్లోని స్వర్గీయ వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు కాంగ్రెస్ నేతలు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలోని బీఎస్ఎన్ఎల్ ఆఫీస్ పక్కన ఏర్పాటు చేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకరన రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోటూరి మానవతారాయ్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డా. మట్టా రాఘమయి దయానంద్‌లు శనివారం ఆయా పార్టీ కార్యాలయాల్లో వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్. రాజశేఖర్ రెడ్డి పేద ప్రజలు, బడుగు మరియు బలహీన వర్గాల వారికోసం ఎ న్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పేద ప్రజల ఆశా జ్యోతిగా బడుగు, బలహీన వర్గాల బాంధవుడిగా ప్రజల హృదయాల్లో చిరస్మరణీయంగా నిలిచిపోయారని వారు అన్నారు. 104, 108, ఆరోగ్య శ్రీ వంటి పథకాలు ఆనాడు ప్రవేశ పెట్టడంతో నేడు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ పడుతున్నాయని కొండూరు సుధాకర్, డా. రాఘమయి,పోటూరి మానవతా రాయ్‌లు వేరు వేరు ప్రకటనలలో వివరించారు. అనంతరం సత్తుపల్లి నుండి మోటార్ సైకిళ్లపై ర్యాలీగా బేతుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కౌన్సిలర్‌లు మందపాటి పద్మజ్యోతి రవీందర్ రెడ్డి గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు ఉడతనేని అప్పారావు, మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, టెక్స్‌మో కృష్ణారెడ్డి, కొత్తూరు కోటేశ్వరరావు, గాదె రెడ్డి సుబ్బారెడ్డి, డిఎన్. చారి, కంభంపాటి కాంతారావు, దొడ్డా కిషోర్, మానస నాని, ధరావత్ నాగరాజు, సింగరేణి కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టియూసీ కార్యదర్శి నరుకుళ్ల అప్పారావు, బొలిశెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్ అరెస్టు

## -ప్రేలుడు సామగ్రి స్వాధీనం -వివరాలు వెల్లడించిన ఏఎస్పీ పారితోష్ పంకజ్



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం డివిజన్ పరిధిలోని చర్ల మండలం పాత చర్ల ఏరియాలో చర్ల పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీలలో నిషిధిత మావోయిస్టు పార్టీకి చెందిన కొరియర్‌ను అరెస్టు చేశారు. కొరియర్‌ను అదుపులోని తీసుకుని విచారించగా వరంగల్ జిల్లా నర్సంపేట మండలంలోని ఎస్సీ కాలనీకు చెందిన అగారపు స్వామిగా గుర్తించడం జరిగిందని గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పీ కార్యాలయంలో పాత్రికేయుల ముందు కొరియర్‌ను చూపిస్తూ ఏఎస్పీ పారితోష్ పంకజ్ మాట్లాడుతూ.. ఇతను గతంలో 2000-2005 మధ్యకాలంలో నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ నర్సంపేట ఏరియా ఎల్‌జీఎస్ దళ సభ్యునిగా అప్పటి ఎల్‌జీఎస్ దళకమాండర్ కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్ దళంలో పనిచేసే 2005వ సంవత్సరంలో వరంగల్ జిల్లా ఎస్పీ ఎదుట లొంగిపోయాడని, గత మూడు సంవత్సరాల నుండి నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులైన దామోదర్, ఆజాద్‌లకు కొరియర్‌గా వ్యవహరిస్తూ వారికి అవసరమైన మెడిసిన్, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రాన్ని చేరవేస్తుండడంతోపాటు మావోయిస్టు దళ నాయకుల ఆదేశాల ప్రకారం వరంగల్ జిల్లాలో వ్యాపారస్తులు, కాంట్రాక్టర్ల దగ్గర నుండి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తూ మావోయిస్టు పార్టీకి చేరవేస్తున్నాడని, మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులైన దామోదర్,ఆజాద్‌ల ఆదేశాల మేరకు గత సంవత్సరం మావోయిస్టు పార్టీకి పేలుడు పదార్థాలను సరఫరా చేసాడని, ప్రస్తుతం దామోదర్, ఆజాద్‌ల ఆదేశాల మేరకు వరంగల్‌లోని ఒక కంకర మిల్లు యజమాని దగ్గర నుండి రూ.60వేలు వసూలు చేసాడని, అదేవిధంగా నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన మరి కొంతమంది కొరియర్ల దగ్గర నుండి పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకుని వీటన్నింటితో పాటు ఒక కొత్త సెల్‌ఫోన్‌ని నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ అగ్ర నాయకులైన దామోదర్, ఆజాద్‌లకు చేరవేయుటకు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారని తెలిపారు. ఇతడు చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నిషేధిత సిపిఐ మావోయిస్టు సభ్యులతో కలిసి భద్రతా బలగాలను చంపాలనే లక్ష్యంతో ప్రెషర్ మైన్లను(2022 సంవత్సరంలో రెండు కేసులు 2023వ సంవత్సరంలో ఒక కేసు) అమర్చిన సంఘటనలలో ప్రమేయం ఉన్నట్లుగా నిర్ధారణ అయిందన్నారు. ఇతని వద్ద నుండి రూ.60వేల నగదు, రెండు సెల్‌ఫోన్‌లు, పేలుడు పదార్థాలైన కార్డెక్స్ వైరు 25 మీటర్లు, డిటోనేటర్స్ 3, జిలెటిన్ స్టిక్స్ 10లను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. అరెస్టు కాబడిన జ్యుడిషియల్ రిమాండ్ నిమ్మిత్తం భద్రాచలం కోర్టు నందు ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా నిషేధిత మావోయిస్టు పార్టీకి ఎవరైనా సహకరించి సంఘ విద్రోహ చర్యలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని, భాగంగా ఏఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 141 బిఎన్ సీఆర్‌పిఎఫ్ సెకండ్ ఐసీ ప్రీత, సీ చర్ల పోలీస్ ఇన్‌స్పెక్టర్ బి.రాజగోపాల్, టి.వి.ఆర్ సూరి, ఎస్ఐ నర్సి రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## మోటార్, కాపర్ వైర్ దొంగలను అరెస్టు చేసిన పోలీసులు

పాల్వంచ, సెప్టెంబర్ 2 - (ప్రభాతవార్త): వ్యవసాయ మోటార్లను దొంగిలించడానికి అలవాటు పడిన ముగ్గురు దొంగలను పాల్వంచ రూరల్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ వినయ్‌కుమార్ మాట్లాడుతూ... కుక్కునూరు మండలానికి చెందిన అల్లం రమేష్, వీఎం బంజర మండలా నికి చెందిన మల్లె లక్ష్మణ్‌రావు, అశ్వారావుపేట మండలానికి చెందిన పూజారి లక్ష్మయ్య అలి యాజ్ బొర్రయ్యలు చిన్న వయస్సులోనే చెడు వ్యసనాలకు బానిసలై తమ తమ స్వగ్రామాలను విడిచి బయట ప్రాంతాల్లో సంచరించసాగారు. ఆ క్రమంలోనే వారు ముగ్గురికి బూర్గంపాడు బస్టాండ్‌లో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి ముగ్గురు పాల్వంచ మండలంలోని దంతెలబోర, నాగారం, సంగం ఉల్వనూరు, ములకలపల్లి మండలం, బూర్గంపాడు మండలాల్లో పలు ప్రాంతాల్లో వ్యవసాయ మోటార్లను, సర్వీస్ వైర్లను, అల్యూమినియం వైర్లను, కాపర్ వైర్లను చోరీ చేయడం మొదలుపెట్టారు. చోరీ చేసిన వస్తువులను బూర్గంపాడు, పాల్వంచలోని రెండు పాత ఇనుప దుకాణాల్లో అమ్మి వేశారు. తాజాగా ఉల్వనూరు ప్రాంతంలో చోరీ చేసిన కాపర్ వైర్లను అటవీ ప్రాంతంలో భద్రపర్చి విక్రయించడానికి ఉల్వనూరు అటవీ ప్రాంతం నుంచి పాల్వంచ బయల్దేరారు. ఈ క్రమంలోనే పాల్వంచ రూరల్ ఎస్సై కార్తీక్‌కు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో రాజాపురం వద్ద వాహన తనిఖీ చేస్తుండగా గోనెబస్తా మూటలతో ముగ్గురు నిందితులు అనుమానంగా తారసపడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ముగ్గురు కలిసి 11 చోరీలకు పాల్పడినట్లు విచారణలో బయటపడింది. అనంతరం నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు ఆయా పాత ఇనుప దుకాణాల నుంచి మూడున్నర లక్షల విలువైన కాపర్ వైర్లు, మోటార్లు, సర్వీస్ వైర్లు, చోరీలకు ఉపయోగించే పరికరాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అప్రమత్తంగా వ్యవహరించి 11 కేసుల్లో నిందితులుగా ఉన్న ముగ్గురు దొంగలను అరెస్టు చేసిన పాల్వంచ రూరల్ ఎస్సై కార్తీక్, సిబ్బందిని ఐసీఐ అభినందించారు. పట్టుబడిన వారితో పాటు దుకాణాల యజమానులపై కేసులు నమోదు చేశారు.

## అర్హులైన ఓటర్లను నమోదు చేయాల్సిన బాధ్యత బీఎల్వోలదే

### - కల్లూరు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి



తల్లాడ, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త): అర్హులైన ఓటర్లను నమోదు చేయాల్సిన బాధ్యత బీఎల్వోలపైనే ఉందని కల్లూరు ఆర్డీఓ అశోక్ చక్రవర్తి స్పష్టం చేశారు. శనివారం మండలంలోని పినపాక, నారాయణపురం, తల్లాడ, మల్లారం పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ బి. రవికుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్వోలతో మాట్లాడుతూ అర్హులైన ఓటర్లు ఓటు రాలేదని మాట రావద్దని, 18, 19 సంవత్సరాల వయస్సు వారు నాలుగు శాతం నమోదు చేయాల్సిన బాధ్యత బీఎల్వోల పైనే ఉందని గుర్తు చేశారు. ఓటర్ లిస్టులో మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని, ఇక్కడి ఓటర్లు వేరే గ్రామాల్లో నమోదు చేయించుకోవాలంటే ట్రాన్స్‌ఫర్ కూడా చేసుకోవచ్చని తెలిపారు. ఆదివారం కూడా ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ ఉందని, ఆ కార్యక్రమంలో కూడా బీఎల్వోలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు శ్రీనివాస్, కొండపల్లి శ్రీదేవి, ఎండి. తాజుద్దీన్, ఎంపీఓ తిరుపతిరావు, పంచాయతీ కార్యదర్శి, బీఎల్వోలు ఎస్‌కె. సాజిద్, ఎస్‌కె. రహీం తదితరులు పాల్గొన్నారు.

## కుర్నవల్లి అభివృద్ధి కోసం శాయశక్తులా కృషిచేశా



తల్లాడ, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త): కుర్నవల్లి అభివృద్ధి కోసం శాయశక్తులా కృషిచేశానని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. శనివారం కుర్నవల్లి గ్రామంలో దళితులు ఎమ్మెల్యేకు పూలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాళ్ళ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించానని, కుర్నవల్లి రోడ్డు నిర్మాణం పూర్తి చేయించటం జరిగిందని, ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న కుర్నవల్లి - పుణ్యపురం రోడ్డుకు నిధులు మంజూరు చేయించానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రైతుబజార్ వద్ద పగిలిన కిన్నెరసాని పైప్‌లైన్



కొత్తగూడెం, సెప్టెంబర్ 2 - (ప్రభాతవార్త): ఏంటి... రోడ్డుపై ఇంతలా నీరు పారుతోంది... భారీ వర్షం కురిసిందా... లేదా వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయా అని అనుకుంటే పొరపాటే మరి... ఎందుకంటే ఇది వర్షపు నీరు కాదండోయ్ బాబు ప్రజలకు తాగునీటిని అందించే కిన్నెరసానిపైప్‌లైన్ పగలడంతో రోడ్డుపై పారుతున్న నీరు... కొత్తగూడెం మున్సిపాలిటీకి మంచినీటిని సరఫరా చేసే పైప్‌లైన్ శనివారం రాత్రి స్థానిక రైతుబజార్ వద్దభారీ శబ్దంతో పగిలిపోయింది. అక్కడ పక్కనే ఉన్న యాపిల్ బండి ఎగిరి పక్కనే పడటంతో ఉన్న యాపిళ్లన్నీ నీళ్ల పాలయ్యాయి. బండి యజమానికి తృటిలో పెద్ద ప్రమాదం తప్పింది. భారీగా బయటికి వస్తున్న నీటితో ట్రాఫిక్ నిలిచిపోయింది.

## ఇంజనీరింగ్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన సాయిస్ఫూర్తి విద్యార్థులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 2,(ప్రభాతవార్త):



జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీ హైదరాబాదు ప్రకటించిన బీటెక్ మూడవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలలో సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి కళాశాల పేరును నిలబెట్టారు. బీటెక్ మూడవ సంవత్సరం ఫైనల్ పరీక్షా ఫలితాలలో జేఎన్‌టియూ శనివారం ప్రకటించిన ఫలితాలలో సత్తుపల్లి మండలం, బి.గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కళాశాల పేరు ప్రతిష్టలను మరో సారి నిలిపారు. బ్రాంచ్‌ల వారిగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల వివరాలను కళాశాల ప్రిన్సిపల్ డా. వి.శేషారత్నకుమారి శనివారం పత్రికలకు విడుదల చేశారు. కంప్యూటర్ సైన్స్‌లో నల్లగుండ్ల తేజశ్విని 8.68, పసుమర్తి రేష్మా 8.36, కె. తేజశ్విని 8.18, అడపా నవ్య మాధురి 8. 18, నాగళ్ల సింధూ 8.18, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ (ఈసిఈ) విభాగంలో కొదుమూరి నీరజ 8.09, ధర్మాల అనూష 7.86, ఆరేలపల్లి త్రివేణి 7.73, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం (ఇఇఇ) కోదూరి హరికృష్ణ 8.73, అన్నమాల శ్రియా 7.95, బమ్మిడి శ్రీనివాస్ 7.86, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ (సిఎస్ఎం) నాగం సూర్యనారాయణ 8.50, కె. భారతి 8.18,కె. మానస 8.14, వి. పూజిత 8.14, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం (మెకానికల్) పోతురాజు నరేంద్ర 7.09, భూక్యా రాజేష్ 6.77, మహిసాక్షి వినోద్ 6.73 పైన తెలిపిన విద్యార్థినీ విద్యార్థులు బ్రాంచ్‌ల వారిగా ఉత్తమ ఫలితాలు సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రముఖ పారిశ్రామివేత్త, హెట్రో డ్రగ్ అధినేత, రాజ్య సభ సభ్యులు, సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డా. బండి పార్థసారథిరెడ్డి, విపాసన ఎడ్యుకేషన్ ట్రస్టీ బండి అన్విత ఒర్చువల్‌గా మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థినీ, విద్యార్థుల కృషి అభినందనీయమని వారు అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్‌రెడ్డి, కళాశాల డైరెక్టర్ డా. చెన్నుపాటి విజయ్ కుమార్, అన్ని ఇంజినీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.

## సత్తుపల్లిలో నిరసన దీక్ష



సత్తుపల్లి, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త):

ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ నెరవేర్చాలని రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు

పి. వెంకట్ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం సత్తుపల్లి అంబేద్కర్ సెంటర్‌లో ఆ సంఘం నాయకులు నిరసన దీక్ష చేపట్టారు. దివంగత నేత, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆనాడు మెగా డీసిఎస్ వేసి 50 వేల టీచర్ల పోస్టుల భర్తీ చేశారని, అదే తరహాలో ఈ ప్రభుత్వం మెగా డీసిఎస్ వేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని వారు నిరసన దీక్ష చేపట్టారు. ఎన్ఎస్‌యూసి చేపట్టిన నిరసన దీక్షకు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ మహిళా నాయకురాలు డా. మట్టా రాఘమయి దయానంద్, ఐఎ న్‌టియూసి కొత్తగూడెం ఏరియా సింగరేణి సెక్రటరీ నరుకుళ్ల అప్పారావులు సంఘీభావం తెలిపారు. ఎన్ఎస్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు అవరపల్లి సతీష్ గౌడ్, దీపక్ సాయి, గోవర్ధన్, కళ్యాణ్, ప్రశాంత్ రెడ్డి, కార్తీక్, ఇబ్రహీం, పవన్, గణేష్ గౌడ్, నవీన్,రవి తేజ తదితరులు ఈ దీక్షలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మోటకొండూర్, (ప్రభాతవార్త :

మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన కందుల వీరయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబసభ్యులు, అతని కుమారులు ఐలయ్య, యాదగిరి, శ్రీనివాస్‌లను సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు.

## పుల్లయ్య బంజర్‌లో రక్తదాన శిబిరం



కల్లూరు, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త

జనసేన అధినేత, సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను శనివారం మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తహీనత బారిన పడుతున్న వారికి రక్తసేకరణ కార్యక్రమంలో భాగంగా యువకులు రక్తదానం చేసి ప్రభుత్వాసుపత్రికి అందించారు. ఈ సందర్భంగా భారీ కేకును కట్ చేసి పుల్లయ్య బంజర్ నుండి కల్లూరు మీదుగా పేరువంచ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బుర్రి లక్ష్మణరావు, పసుపులేటి సుబ్బారావు, బుర్రి ఫణి, నీలం నాగరాజు, బుర్రి రాకేష్, వంశీ, నరసింహారావు, దుర్గ, వెంకటేశ్వరరావు, హనుమంతరావు, కరుణాకర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటియూలో చేరిన కార్మికులు

పెనుబల్లి రూరల్, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త:

భవన నిర్మాణ కార్మికులు సుమారు 100 మంది సీఐటియూ జిల్లా కార్యదర్శి చెలమాల విఠల్ ఆధ్వర్యంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా సీఐటియూ జిల్లా కార్యదర్శి విఠల్ వారిని సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికశాఖ మంత్రి శాసన సభ సాక్షిగా భవన కార్మికుకు మేడే రోజు ప్రకటించిన హామీలు నెరవేర్చాలని, కార్మికులకు మగవారికి మోటార్ సైకిల్, స్త్రీలకు స్కూటీలను వెంటనే అందజేయాలని, కార్మిక వెల్ఫేర్ బోర్డులో ఉన్న పెండింగ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కార్మిక సమస్యలపై సెప్టెంబర్ 5న హైదరాబాదులోని లేబర్ కమిషన్ కార్యాలయంను ముట్టడించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గాయం తిరుపతిరావు,గుడిమెట్ల బాబు,ఎస్‌కె. పెద్ద రాజీ, చిన్న రాజీ, వర ప్రసాద్, మస్తాన్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో కొండూరు విస్తృత పర్యటన

సత్తుపల్లి,సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త:

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ద్వారకాపురి, విరాట్‌నగర్‌లో , గాంధీనగర్ వీధులలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్టుకు కృషి చేస్తున్న కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ శనివారం పై వీధులలో విస్తృతంగా పర్యటించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కో - కన్వీనర్, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడిగా ప్రజల ఆశీస్సుల కోసం మీ ముందుకు వచ్చానని మీరంతా ఆశీర్వదించాలని ఈ సందర్భంగా కొండూరు కోరారు. కాంగ్రెస్ పార్టీ చీఫ్ రాహుల్‌గాంధీ ప్రకటించిన ఎన్నికల మ్యాన్ ఫెస్టో కరపత్రాలను పై వీధులలో గడపగడపకు వెళ్లి ప్రజలకు కరపత్రాలు అందించి వారి



ఆశీర్వచనాలు పొందారు. బడుగు, బలహీన వర్గాల మరియు సమాజంలోని నిబ్బండ వర్గాల ప్రజల యొక్క సంక్షేమం కోసం కాంగ్రెస్ కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వ విధానాల పట్ల ప్రజలు విసిగి వేశారి కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని ఒక నిర్ణయానికి వచ్చారని ఈ సందర్భంగా కొండూరు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, కౌన్సిలర్లు మందపాటి పద్మజ్యోతి రవీంధర్‌రెడ్డి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, గౌరి గూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, టెక్స్‌మో కృష్ణారెడ్డి, గాదిరెడ్డి సుబ్బారెడ్డి, ధరావత్ నాగరాజు, కొత్తూరు కోటేశ్వరరావు, దొడ్డా కిషోర్, డిఎన్. చారి, కంభంపాటి కాంతారావు, ఉదయ్,మానస నాని, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాలొగన్నారు.




## వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు





కల్లూరు, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త

పేద ప్రజల ఆశాజ్యోతి, బడుగు, బలహీన వర్గాల బాంధవుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వైఎస్. రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి వేడుకలను శనివారం మండల పరిధిలోని పేరువంచ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు ఎల్లమరెడ్డి వెంకట్రామిరెడ్డి, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోను వెంకటకృష్ణ, దొడ్డి పసుపురెడ్డి, అనంతరాములు, బొల్లపు వెంకట నరసింహారెడ్డి, మురళి, వీరయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో...

కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ మెయిన్ సెంటర్లో కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కల్లూరు ప్రజలకు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మర్సకట్ల బాలరాజు, కెవి. ఏనుగు సత్యంబాబు, దామాల సురేష్, భూక్య శివనాయక్, చల్లారి వెంకటేశ్వర్‌రావు, కర్నాటి అప్పిరెడ్డి, యనమల రాము, తురాబలి, యాకుబ్, షేక్ ఉస్మాన్, నల్లగట్ల పుల్లయ్య, బత్తుల రాము, నోటి కృష్ణారెడ్డి, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మండల గ్రామ సమాఖ్యల చట్టాలపై అవగాహన



కల్లూరు, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త

కల్లూరు స్త్రీ శక్తి భవనంలో మండల గ్రామ సమస్యల పరిపాలనపై ఏపిఎం, సీసీలకు శనివారం జిల్లా తనిఖీ అధికారి అవగాహన నిర్వహించారు. గతంలో ఉమ్మడి జిల్లా అనుబంధంగా ఉన్న సమయంలో నిధులు, విధులు, క్రమశిక్షణ, పరిపాలన విధానంలో ఆనాడు ఉన్న నిబంధనలు, పరిపాలన విధానం, ఈనాడు అన్ని నిబంధనలు మారా యని తెలిపారు. ప్రస్తుతం మండల సమైఖ్య గ్రామ సమైక్య పరిపాలన సభ్యులు, మూడు సంవత్సరాలు పరిపాలన పెంచటం జరిగిందని, ఈ చట్ట సవరణ జిల్లా వ్యాప్తంగా చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాగా ఉన్న సమయంలో నిబంధనలు ప్రస్తుతం ఉన్న నిబంధనలకు మార్పు జరిగిందని పేర్కొన్నారు. సంఘాలు మార్పిడి, ఎంపికలపై మండలం, గ్రామాల్లో అవగాహన నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం వెంకట రామారావు, సిసిలు వెంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మి, శ్యామలతో పాటు అకౌంటెంట్ అవర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళి

పెనుబల్లి రూరల్, సెప్టెంబర్ 02, (ప్రభాతవార్త:

స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ మంత్రి, టీపీసీసీ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అ ధ్యక్షులు చెలికాని రాజబాబు, వడ్ల మూడి కృష్ణయ్య, బొర్రా మల్లయ్య, అన్నపురెడ్డి శంకయ్య, బొర్రా బాబుగౌడ్, బెల్లం కొండ సీతారాములు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన మహానీయుడు వైఎస్ఆర్

**కామేపల్లి, ప్రభాతవార్త:** పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన మహానీయుడు డాక్టర్ వైఎస్ఆర్ అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, సొసైటి డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, యువజన కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ముక్తి సాంబశివరావు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలు నాయక్ అన్నారు. కామేపల్లి మండల కేంద్రంలో, ముచ్చర్ల ప్రధాన సెంటర్‌లో మండల, గ్రామ కాంగ్రెస్ కమిటీల ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన మహా నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ, వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్



విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో మండుటెండను సైతం లెక్కచేయకుండా పాదయాత్ర చేసి 2పర్యాయాలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్రంలోని రైతులు, కర్షకులు, పేదలు అన్ని వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఫలాలు అదే విధంగా కృషి చేసిన ఘనత వైఎస్ఆర్‌దే అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్, ఆరోగ్యశ్రీ, రైతులకు రుణమాఫీ, ప్రాజెక్టులు, 108 అంబులెన్స్ లాంటి చారిత్రాత్మక పథకాలు కార్యక్రమాలు చేపట్టి పార్టీల కతీతంగా ప్రతి పేదవాడికి ప్రతి అర్హుడికి సంక్షేమ పథకాలు అందించిన మహానీయుడు వైఎస్ఆర్ అని అన్నారు. ఈ వేడుకలలో సర్పంచ్ అజ్మీరా అర్జున్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవెండ్ల రామకృష్ణ, ఆర్‌కెపురం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గండు సాగర్ గౌడ్, సీనియర్ నాయకులు కాశంగి చలమయ్య, తంగెళ్లపల్లి తిరుపతయ్య, దాసరి శ్రీను, సిరిపురపు రవి, నల్లమోతు వెంకటనర్సయ్య, చామంతుల విశ్వనాథం, సిరిపురపు కోటయ్య, కన్నెబోయిన శ్రీను, కోలా వెంకటేశ్వర్లు, బానోత్ బాబు, గడిపల్లి నరసయ్య, సైదులు, వరికొల్లు మంగమ్మ, కనకపూడి వీరస్వామి, దేవెండ్ల సీతారాములు, ఎరుకల రమేష్, భూక్యా బాలు నాయక్, ఆలోత్ శివ, మాలోత్ బావుసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కామేపల్లి, ప్రభాతవార్త:** ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు ఎన్.చందన, జి.శిరీష కోరారు. కామేపల్లి మండలం వద్దుగూడెం, పింజరమడుగు, కొమ్మినేపల్లి తదితర గ్రామాల్లో శుక్రవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రైడే కార్యక్రమాలలో సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నీటి తొట్లలలో నిల్వఉన్న నీటిని తొలగించారు. మురికి నీరు కాలువలలో నిల్వ ఉండకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం కొరకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ



చేశారు. ఆరోగ్య పరమైన సలహాలు, సూచనలు చేశారు. ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకుని వ్యాధులను తరిమివేయాలని కోరారు. ఆరోగ్యంగా ఉండి ఆనందంగా జీవించాలని కోరారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వ వైద్య సేవలను రోగులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌వో సుధారాణి, వెల్‌నెస్ సెంటర్‌ల డాక్టర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు నరేందర్‌నాయక్, ఎం.రాజు, ఎఎన్ఎంలు టి.తులసి, చంద్రిక, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోండి:కందాళ

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. శనివారం రాజేశ్వరపురం గ్రామం నందు శ్రీకంఠమహేశ్వరస్వామి దేవాలయం నిర్మాణం కోసంరూ. 3లక్షలు నగదును ఆదేవాలయం కమిటీకి ఆయన విరాళంగా అందచేసారు. అలాగే, నేలకొండపల్లి గ్రామం నందు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన పాండవుల, పెద్దమ్మతల్లి దేవాలయాల విగ్రహాల ప్రతిష్టామహోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేసారు. అనంతరం, అన్నదానం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంతేకాక, ఆచార్లగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన కాటమరాజుస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఆయన పాల్గొని పూజలు చేసారు. ఈ కార్యక్రమాలలో నేలకొండపల్లి





మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, జెడ్పీ వైస్‌ప్రెసిడెంట్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, నేలకొండపల్లి, రాజేశ్వరపురం ఎంపిటిసి మెంబర్‌లు శీలం వెంకటలక్ష్మి, జటంగి చంద్రమ్మ, ఆచార్లగూడెం, రాజేశ్వరపురం, అమ్మగూడెం, మంగాపురంతండా, నాచేపల్లి గ్రామాల సర్పంచ్‌లు రేగూరి శ్రావణ్‌కుమార్, దండా పుల్లయ్య, గండు సతీష్, భూక్య సుధాకర్, మండల రైతుబంధు కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవీటి నాగేశ్వరరావు, కార్యదర్శి గోలుసు రవి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యెన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కుంచా శ్రీనివాసరావు, దండా రంగయ్య, బొనగిరి కిరణ్, మోరం మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, కొండా కనకప్రసాదు, సామాల కోటేశ్వరరావు, నల్లాని మల్లికార్జునరావు, లింగం యలమంద, దాసరి ఉదయ్, ఆవుల వెంకయ్య, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం కొరట్లగూడెం జోన్ పరిధిలోని కొరట్లగూడెం, కోనాయిగూడెం గ్రామాలలోని సిపిఎం గ్రామశాఖల ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో కొరట్లగూడెం సిపిఎం జోన్ కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు, నాయకులు దేగల వెంకటేశ్వరరావు, బండి రామ్మూర్తి, గురజాల వెంకటేశ్వర్లు, బోయినపల్లి కొండలరావు, గురజాల ఉపేందర్, దేగల హరిప్రసాదు, సరికొండ వెంకట్రావమ్మ, మంకెనపల్లి క్రాంతికిరణ్, గాదె వెంకటేశ్వర్లు, మంకెనపల్లి నర్సింహారావు, చల్లగొండ రమేష్, షేక్.రియాజ్, బోయినపల్లి వీరయ్య, బొడ్డు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




## మేరీ మాటి, మేరీ దేశ్‌ను విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** మేరీ మాటి, మేరీ దేశ్ కార్యక్రమంను బిజేపి శ్రేణులు విజయవంతం చేయాలని బిజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌గౌడ్ పిలుపు నిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడి ఇచ్చిన మేరీ మాటి, మేరీ దేశ్ పిలుపులో భాగంగా అమృతవనం కోసం చేపట్టిన నామట్టి నాదేశం అభియాన్‌ను పురస్కరించుకుని ప్రతి ఇంటి నుంచి మట్టి సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం నేలకొండపల్లి లోని భక్తరామదాసు ధ్యాన మందిరం ఆవరణ నందు మండల బిజేపి పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, నామట్టి నాదేశం మండల ఇంచార్జ్, మండల బిజేపి మైనార్టీమోర్చా అధ్యక్షుడు సయ్యద్ మోహినుద్దీన్, బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి నాయకులు పాగర్తి సుధాకర్, తోగాటి నాగాచారి, కందరబోయిన గోపి, తుడిమళ్ళ ఉపేంద్రచారి పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:** దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 14వ వర్ధంతి వేడుకలను శనివారం నేలకొండపల్లి నందు పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటంకు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ హస్పిటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు కొండా ఉపేందర్, సోమనబోయిన సాయి, పగిడికత్తుల సుదర్శన్, నవీన్, కిన్నెర రవి, తాతా అఖిల్, యాతాకుల వంశీ, పడిశాల అనీల్, కాటూరి శేఖర్, గుంజా గోపి, తోట శివ, మారేపల్లి చంద్రపాల్, తోడాటి రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా బిసి రుణాలు మంజూర్ చేయాలి

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త:**



రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వం బిసి రుణాలను మంజూర్ చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్క బిసి కులవృత్తిదారుడికి రుణంను ఇవ్వాలని బిసి జేఏసి పాలేరు నియోజకవర్గం అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. శనివారం నేలకొండపల్లి నందు బిసి పాలేరు నియోజకవర్గం స్థాయి సమావేశం సంఘం నాయకుడు అన్నవరపు రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో బిసి భవన్‌ను ఏర్పాటు చేయాలని, అర్హులైన బిసిలకు గృహలక్ష్మి పథకం క్రింద రూ. 5లక్షలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తోగాటి నాగాచారి, తుడిమళ్ళ ఉపేంద్రచారి, కొత్తపల్లి వెంకటేష్, కందరబోయిన గోపి, బొమ్మ సత్యనారాయణ, దేవరశెట్టి రాము, నిమ్మల



# అట్టహాసంగా చెన్నై షాపింగ్ మాల్.. ప్రారంభం

**సినీ నటి కృతిశెట్టి, మంత్రి పువ్వాడ చేతుల మీదుగా 17వ షోరూం ప్రారంభం**

**ఖమ్మంలో సందడి చేసిన సినీ నటి కృతి శెట్టి, జబర్దస్త్ టీం**

**సరికొత్త హంగులతో ఖమ్మంలో రెండో బ్రాంచ్ ప్రారంభం**


**భారీగా తరలివచ్చిన అభిమానులు**

**ఖమ్మం, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త**

ఖమ్మంలో అధునాతన హంగులతో సరికొత్తగా రూపుదిద్దుకున్న ది చెన్నై షాపింగ్ మాల్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఖమ్మంలో బైపాస్ రోడ్డు కొత్త బస్టాండ్ సమీపంలో నిర్మించిన 17వ చెన్నై షాపింగ్ మాల్ షోరూమ్‌ను ప్రముఖ సినీ నటి కృతిశెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు. శనివారం ప్రారంభ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సినీ నటి కృతిశెట్టి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, షాపింగ్ మాల్ మేనేజింగ్ డైరెక్టర్లు మర్రి జనార్ధన్‌రెడ్డి, మర్రి వెంకట్‌రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, మర్రి జమునారెడ్డి, మర్రి మధుమతి జ్యోతి ప్రజ్వలన చేసి షోరూం ప్రారంభానికి శ్రీకారం చుట్టారు. పట్టు ఫ్యాన్సీ శారీస్, ఉమెన్స్ వేర్, కిడ్స్ వేర్, మెన్స్ వేర్, జ్యూయలరీ, పలు వస్త్ర, ఆభరణాల విభాగాలను ప్రారంభించారు.

**చెన్నై షాపింగ్ మాల్‌ను ఆదరించండి.. తక్కువ ధరలకే వస్త్ర ఆభరణాలను పొందండి : సినీ నటి కృతి శెట్టి**

ఖమ్మంలో రెండు బ్రాంచ్, రాష్ట్రంలో 17వ షోరూం ప్రారంభోత్సవానికి రావడం సంతోషంగా ఉందని, అన్ని షోరూంలలో కంటే నమ్మకమైన నాణ్యమైన సరసమైన ధరలకు లభించే వస్త్ర, ఆభరణాలు చెన్నై షాపింగ్ మాల్‌లోనే లభిస్తాయని ప్రముఖ సినీ నటి కృతిశెట్టి అన్నారు. వేడుక ఏదైనా ఆ వేడుకకు గౌరవాన్ని తెచ్చే విధంగా వస్త్రాలు చెన్నై షాపింగ్ మాల్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజల ఆదరాభిమానాలు తనకు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.





ఈ సందర్భంగా కృతిశెట్టి నూతన పట్టు వస్త్రాలను ప్రదర్శించారు. బంగారు, వెండి ఆభరణాలను ధరించి చూపరులను కనువిందు చేశారు. కృతిశెట్టిని చూడడానికి అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. షోరూం పరిసరాలు జన సందోహంతో నిండిపోయింది. కేరళ కళాకారుల నృత్యాలు, జబర్దస్త్ టీం శివారెడ్డి, ముక్కు అవినాష్, అదిరే అభి, యాంకర్ మృదుల, తాగుబోతు రాజమౌళి హాస్యవల్లరి అభిమానులను ఆకట్టుకుంది.

# ఇంకెన్నేండ్లు ప్రభుత్వానికి ఊడిగం చేయాలి

**- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:**



దశాబ్దంన్నరగా ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్‌సిబ్బందికి కనీస వేతనాలు, చట్టపరమైన హక్కులు, పనిభద్రత కల్పించకుండా ప్రభుత్వం వారి శ్రమను ప్రభుత్వం దోచుకుంటుందని, ఇంకెన్నాళ్లు ఈ ప్రభుత్వానికి వైద్య సిబ్బంది ఊడిగం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. క్రమబద్ధీకరణ డిమాండ్‌లపై నిరవదిక సమ్మె నిర్వహిస్తున్న సందర్భంగా కలెక్టరేట్ ధర్నా చౌక్ రెండో ఏఎన్‌ఎంలు, నేషనల్ హెల్త్ మిషన్, 104 సిబ్బంది వేరువేరుగా ఏర్పాటు చేసుకున్న నిరసన శిబిరాలను కూనంనేని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ బ్రతుకులు బాగుపడతాయని ఆశించిన కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికుల ఆశలను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నీరుగార్చాడని, తమ ప్రభుత్వం ఏర్పడితే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ వ్యవస్థలను రదునద చేసి అందరికీ రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన మాటలు తొమ్మిదేండ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోలేదన్నారు. కొన్ని శాఖల సిబ్బందిని క్రమబద్ధీకరించి, మరికొందరికి వేతనాలు పెంచి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, నరాటి ప్రసాద్, వేల్పుల మల్లికార్జున్, శ్రీనివాస్, సింధు, జోగా లక్ష్మి, సత్తిబాబు, సుదర్శన్, నాగమణి, వీరన్న, పార్వతి, మాధవి, సజ్జు బేగం, ప్రియాంక, పార్వతి పాల్గొన్నారు.



# రాజీమార్గమే... రాజమార్గం

**- జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి : ఎస్పీ వినీత్**

**కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:**

వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయని... ఒక వేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసిపోతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలోని వివిధ రకాల రాజీపడదగు కేసుల్లోని కక్షిదారులకు విజ్ఞప్తి చేశారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 9వ తేదీ వరకు కొత్తగూడెం, ఇల్లెందు, మణుగూరు, భద్రాచలం కోర్టుల్లో జాతీయ లోక్‌అదాలత్ సందర్భంగా కక్షిదారులకు అందుబాటులో ఉంటారని, అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు సంబంధించిన ప్రజలకు మందలపల్లి గ్రామంలో ఈ నెల 6వ తేదీన న్యాయాధికారులు అందుబాటులో ఉంటారని, మీకు తెలిసిన వాళ్లకు ఏమైనా కేసులు ఉంటే వాటిని రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లైతే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ రెండు రోజుల పాటు జాతీయ లోక్ అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా క్రిమినిల్ కేసులు 130, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 340, ఈ పెట్టి కేసులు 380 కేసులు పరిష్కారమాయ్యయని వెల్లడించారు.

# ఎన్నికలు, ఓటు హక్కు పట్ల అవగాహన, ఎలక్ట్రోరల్ లిట్రసీ క్లబ్‌లు ఏర్పాటు

**- స్వీప్ నోడల్ ఆఫీసర్ మధుసూధన్ రాజు**

**కొత్తగూడెం, సెప్టెంబర్ 2 – ప్రభాతవార్త:**




ఎన్నికలు ఓటు హక్కు పట్ల అవగాహనకు ఎలక్ట్రోరల్ లిట్రసీ క్లబ్ ఏర్పాటు చేసినట్లు స్వీప్ నోడల్ అధికారి, డీఆర్‌డీవో మధుసూదన్ రాజు అన్నారు. శనివారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ఎలక్ట్రో లిట్రసీ నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. మన జిల్లాలో వంద ఉన్నత పాఠశాలల్లో, 70 కాలేజీల్లో క్లబ్‌లు ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల విధి విధానాలు, నూతన, భవిష్యత్తు ఓటర్లు ఓటు హక్కు ప్రాధాన్యత తెలుసుకోవడానికి ఈ క్లబ్ ఉపయోగపడతాయని అన్నారు. ప్రజాస్వామ్య పునాదికై ఓటర్లకు అవగాహన ముఖ్యమని వారి పాత్రను మరింత విస్తృత పర్చడానికి ఎన్నికలు సజావుగా జరగడానికి ఈఎల్‌సీలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు పూసపాటి సాయి, కిరణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

